ఆగష్టు - 2018

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక

ప్రధాన సంపాదకులు :

**రెవ.డా|| కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

చందా వివరాలు :

సంవత్సర చందా రూ. 200/-
పోషక చందా రూ. 1500/-
జీవితచందా రూ. 5000/-


చిరునామా :

ఎడిటర్, పరిశుద్ధత
పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను
ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా
ఫోన్: 08592-231281
సెల్ : 9704255416


బ్యాంక్ అకౌంట్ వివరాలు :

A/c Name: **K. Joseph**
A/c No.: **10957380353**
Bank: SBI Main Branch, Ongole
IFSC Code : SBIN0000890

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| తిమోతి | కొడవటికంటి | 03 |
| శాశ్వత రక్షణ | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 07 |
| జ్ఞానము కలిగిన స్త్రీ | శ్రీమతి రేచల్ జోసఫ్ | 08 |
| మోడ్రన్ క్రైస్తవ్యం | సి.షెఫెలా, దొనకొండ | 09 |
| దేవుడు-సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 11 |
| సాక్ష్యము | సహో.రమేష్, చిలంకూరు | 12 |
| నిజమైన స్వాతంత్ర్యము | కె. ఇమ్మానియేల్ రాజేంద్ర | 15 |
| మదర్‌తెరీసా | బ్రదర్ కె. సామ్రాట్ | 16 |
| బైబిలు కథలు | మామయ్య కథలు రెవ.డా||కె.జోసఫ్‌గారు | 18 |
| దేవుడు అసహ్యించుకుంటాడు | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 24 |



INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

EVANGELISM
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

RELIEF
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

పాఠకులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 70 సం॥లు దాటి 71వ సం॥లోకి అడుగుపెట్టాము. మన దేశానికైతే స్వాతంత్ర్యం వచ్చింది కానీ, దేశంలో నివశిస్తున్న మనకు లోకాధికారి అయిన సాతాను చెర నుండి విముక్తి లభించలేదు. అనేకమంది సాతాను చెరలో చిక్కుకొని కొట్టుమిట్టాడు తున్నారు. అనేకమంది సాతాను పన్నిన తాగుడు, జూదము, వ్యభిచారము, ధనాపేక్ష మొదలైన వలల్లో చిక్కుకొని తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ప్రసంగి 7:29లో “దేవుడు నరులను యథార్ధవంతులనుగా పుట్టించెను గాని వారు వివిధమైన తంత్రములను కల్పించుకొనియున్నారు” వ్రాయబడినట్లు, మానవులందరూ దేవుడు వారికిచ్చిన స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగపరచుకొని, తమ కోసం వివిధ తంత్రాలు కల్పించుకొని సాతానుకు బంధీలుగా మారిపోతున్నారు. వారంతా వాటి నుండి బయటపడినప్పుడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు. దేవుని వాక్యము తెలియని వారెందరో సాతానుకు బంధీలుగా చిక్కుతున్నారు. వారంతా సాతాను చెర నుండి విడుదల పొందాలంటే వారికి వాక్యము బోధింపబడాలి. “మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును” యోహాను 8:31.32. కాబట్టి అలాంటి వారికి వాక్యము అందించబడేలా, వారు సత్యమును గ్రహించి, సాతాను చెర నుండి విడుదల పొంది, నిజమైన స్వాతంత్ర్యము పొందేలా ప్రార్ధన చేద్దాము. అలాంటి వారికి సువార్త అందించబడాలని, వారు సాతాను బంధకాల నుండి విడుదల పొందాలని దేవుడు తన రాకడను ఆలస్యము చేయుచున్నాడని గ్రహించాలి. దేవుడు మిమ్మును దీవించును గాక!

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరు చున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**

**A/c No. 10957380353**

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# తిమోతి

**10**

**(అపొస్తలుడు మూడవభాగం)**

**– కొడవటికంటి**

"నీవు చేయుచున్న ఈ నూతన బోధ ఎట్టిదో మేము తెలిసికొన వచ్చునా?" అని అడిగాడు ఒక న్యాయాధిపతి.

"కొన్ని క్రొత్త సంగతులను మా చెవులకు విని పించుచున్నావు గనుక వీటి భావమేమో మేము తెలిసికొన గోరుచున్నాము" అన్నాడు మరియొక న్యాయాధిపతి మర్యాదగా. పౌలు సభ మధ్యలో ఉన్నందు న సభికుల నందరినీ పరీక్షగా చూశాడు. అప్పుడు ప్రభువు చెప్పిన మాటలు–ఈ దొడ్డివి కాని వేరే గొఱ్ఱెలు ను నాకు కలవు. వాటిని కూడ నేను తోలుకొని రావలెను. అవి నా స్వరము వినును. అప్పుడు మంద ఒక్కటియు గొఱ్ఱెల కాపరి ఒకడను అగును అనిన మాట గుర్తుకు వచ్చింది. ఇప్పుడు తాను ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పండితుల సభలో ఒంటరిగా క్రీస్తు కొరకు నిలబడ్డాడు. ఇంతకు పూర్వమే పిసిదియ అంతియొకయలో యూదులను వదలి అన్యజనుల మధ్య సువార్తను ప్రకటిస్తానని చెప్పిన తర్వాత అన్యజనులకు సువార్తను సమాజ మందిరాలలో బోధించాడు. ఇప్పుడు ఈ ఏథెన్సు తన యొక్క పూర్వ వైభవాన్ని చాలామట్టుకు పోగొట్టుకుంది. ఇది కనీసం ఈ ప్రాంతానికి రాజధాని కూడా కాదు. అయినప్పటికీ ఈ పట్టణం గొప్పతనానికి దేనితోను తీసిపోనట్టిది.

"ఏథెన్సు వాసులారా!" అని సంబోధించినప్పుడు ఆ స్వరము అక్కడ కూర్చున్న ప్రతి ఒక్కరిని పేరు పేరున పిలిచినట్లుగా అనుభూతి కలిగింది. స్వచ్ఛమైన గ్రీకు భాషలోని పిలుపు అది. "మీరు సమస్త విషయాలలో అతి దేవతాభక్తి గలవారైయున్నట్లు నాకు కనబడుచున్నది" అనినందుకు వారందరూ అతనిని గౌరవంగా చూశారు.

"మీరు అనేక దేవతలకు పూజచేస్తూ తెలియబడని దేవునికి కూడా పూజలు చేయుచున్నారు. ఆ తెలియబడని దేవుని గూర్చి నేను మీకు ప్రచురపరచుచున్నాను" అని అన్నప్పుడు సభలోని వారంతా నిశ్శబ్దంగా కూర్చున్నారు. దేవునికి ఎవరి సహాయం అవసరం లేదు. ఈ సర్వసృష్టికి నిర్మాణకుడైన దేవుడు ఆదియు, అంతమునై యున్నాడు. విశ్వమంతటిని సృష్టించిన దేవుడు హస్తకృతమైన దేవా లయాలలో ఇమడలేడు. ఇప్పుడు ఈ వర్తమానము పాత నిబంధనను గురించి గాని, ఇశ్రాయేలు జనాంగమును గురించిగాని, మెస్సయ్యను గురించి గాని ఏమి లేదు" అందరూ నిశ్శబ్దంగా వింటున్నారు. "ఆ అజ్ఞాన కాలము లను దేవుడు చూచి చూడనట్లుగా ఉండెను. ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు" అని అన్నప్పుడు సభలో కొంత కలకలం బయలుదేరింది. కొంచెం ఆగి "ఎందుకంటే తాను నియమించిన మనుష్యుని చేత నీతి ననుసరించి భూలోకానికి తీర్పు తీర్చబోయే ఒక దినమును నిర్ణయించియున్నాడు. మృతులలో నుండి ఆయనను లేపి నందున దీని నమ్ముటకు అందరికిని ఆధారం కలుగజేసి యున్నాడు" అని ముగించక ముందే ఎపికూరీయులు పెద్దగా నవ్వటం, గోల చేయటం ప్రారంభించారు. స్తోయికులు మాత్రం "దీని గూర్చి నీవు చెప్పినది ఇంకొక సారి విందుము" అని లేచారు. పౌలు తలవంచుకొని బయటకు నడిచాడు. అలానే నడుస్తూ తన బస చేరు కున్నాడు. తనకు దారిలో కనిపించిన ప్రతి విగ్రహం తనను ఎగతాళి చేస్తున్నట్లుగా అనిపించింది. తన బసలో అలా పండుకొని ఎంతసేపు ఉన్నాడో తనకు తెలియదు. తెల్లవారి చాలా సమయం అయింది అనుకున్నాడు. రాత్రి

భోజనం చెయ్యలేదు. నిన్న రాత్రి సభలో జరిగిన సంఘట నలన్నీ కళ్ళముందే జరిగాయి. నిట్టూర్పు విడిచాడు. తలుపు తట్టిన శబ్దం విని ఎవరై ఉంటారా అనుకుంటూ తలుపు తీసి ఆశ్చర్యపోయాడు. రాత్రి సభలోని న్యాయాధి పతులలో ఒకరు. ఆయన ప్రక్కన ఒక స్త్రీ నిలబడి ఉన్నది.పౌలు వారిని లోనికి ఆహ్వానించాడు. అందరూ కూర్చున్న తరువాత అతను ధియోమాసియు, అతని భార్య దమరి అని పరిచయం చేసుకున్నాడు. "రాత్రి మీ ప్రసంగం పూర్తి కాలేదు" అన్నాడు. పౌలు మౌనంగా ఉన్నాడు. "ఆ వర్తమానం వినాలని" అని అగాడు. పౌలు హృదయం ఒక్కసారిగా ప్రజ్వరిల్లిన వెలుగువలె అయింది. యేసుని గురించి ఒక గంట మాట్లాడిన తరువాత అందరూ మోకరించి ప్రార్థించారు. "మీరు ఇక్కడ ఎంతకాలం ఉంటారు?" అని అడిగాడు న్యాయాధి పతి. "మా సహోదరులు బెరయ నుండి రాగానే వెళ్తాము" అని చెప్పాడు పౌలు."అయితే మా ఇంటికి రండి" అని ఆహ్వానించారు వారు. "అలా కాదు, సీల, తిమోతి మరల నన్ను వెదకకుండా ఈ సమాజమందిరం లోనే ఉండి వారు వచ్చిన తరువాత మీ దగ్గరకు వస్తాము'' అని చెప్పాడు పౌలు జబద్యా సమాజ మందిరపు అధికారి. ఎక్కువ తత్త్వజ్ఞాని. మత విషయా లతో పాటు తత్త్వశాస్త్రం కూడా చదివాడు. పౌలు బసకు వచ్చాడు. అభివందనములు అయిన తరువాత "అపోల్లొని యస్ ఈ పట్టణమునకు వచ్చారు. మీరు కలుస్తారా?" అని పౌలును అడిగాడు. అపోల్లొనియస్ ఎవరన్నట్లుగా జబద్యా వైపు చూశాడు పౌలు "ఆయన గొప్ప కవి. ఈ పట్టణం యొక్క విగ్రహారాధనను బహిరంగంగా ఖండిస్తుం టాడు. తేనా పట్టణ పౌరుడు. అతని వెంట ఎప్పుడూ అతని శిష్యులు కూడా ఉంటారు. పోయిన సంవత్సరం ఆయన ఈ పట్టణానికి వచ్చినప్పుడు కొందరు యువకులు ఆయనకు స్వాగతం చెప్తూ తమ చేతులు పైకెత్తి 'ఏథెన్సు పట్టణ సాక్షిగా మేమందరం ఒక మాటగా ఒక ఓడలో బయలుదేరి ఫిరాయిన్ పట్టణానికి మీ యొద్దకు రావాలని యున్నాము' అని అరిచారు. వారందరిని శిష్యులుగా స్వీకరించి తత్త్వశాస్త్రం, భూగోళశాస్త్రం నీతిశాస్త్రం బోధిం చాడు" అని చెప్పాడు .

"మావారు వచ్చిన తర్వాత వారిని కలుస్తాను" అని చెప్పాడు పౌలు. తరువాత పౌలు మరో వారం రోజులు ఏథెన్సులోనే గడిపాడు. సీల, తిమోతి రాక కొరకే గాక ప్రభువును నూతనంగా విశ్వసించిన ధియోమాసియా, దమరి మరికొందరి ఆధ్యాత్మిక ఎదుగుదలకై వారితో గడిపి, సీల, తిమోతి ఏథెన్సుకు వచ్చినప్పుడు కొరింథి లోని సమాజ మందిరంలో తనను కలుసుకొనవలసి నదిగా జబద్యాకి చెప్పి కొరింథు నకు బయలుదేరాడు.

ఓడ కొరింథువైపుగా ప్రయాణం సాగింది. తనతో ప్రయాణం చేస్తున్న అకయకు ముప్పది సంవత్సరముల యువకుడు. అకయకు కొరింథులో నివసిస్తున్నాడు. కొంచెం చదువుకున్నవాడు, యూదుడైనందున పౌలుతో పరిచయం త్వరగా పెరిగింది. వస్త్రధారణ యూదులదే. ఏథెన్సు నుండి కొరింథు నగరానికి వెళ్ళేదారిలో పడవ మీద నాలుగు గంటల ప్రయాణమైన తరువాత ఏథెన్సు ఎడమ ప్రక్కగా సాలమిస్ ద్వీపం కనిపించింది. అక్కడ సముద్రం నిశ్చలంగా సరస్సు లోని నీళ్ళవలె కనబడు తుంది. కుడివైపున దగ్గరలోనే ఎలూసియా పట్టణం ఒక ఎత్తైన కొండ మొదట్లో ప్రకాశమానంగా కనిపిస్తుంది. అకయకు ఓడ పైభాగాన నిలబడి ఉన్నాడు. పౌలుకు, తన కుడిచేయి చూపిస్తూ "అదే అదే ఆగరా మర్మములు ఎడమ వైపున కనబడే చిన్న కొండని చిన్న రహస్య ములు. ఆ ప్రక్కనే కనబడే పట్టణాన్ని పెద్ద మర్మముల పట్టణం అని అంటారు" అని చెప్పాడు అకయకు. "ఈ వేడుకలు అంటే రహస్యమైన ఈ పండుగలలో పాల్గొన టానికి చుట్టుప్రక్కల అన్ని గ్రామాల నుండి అనేకమంది భక్తులు ఎండాకాలంలో ఇక్కడికి వస్తారు. ఈ వేడుకల తర్వాత పెద్ద వేడుకలు జరుగుతాయి" అన్నాడు అకయకు.

"ఎండాకాలం ఏ మాసంలో ఈ ఉత్సవాలు జరుగుతాయి" అని అడిగాడు పౌలు. ఓడ ఆ పట్టణాన్ని సమీపించే కొలది ఆ పట్టణం అందంగా కనబడుతుంది. "బొయిడ్రొమియోను నెల పద్నాల్గవ తారీఖు, అదే పూర్ణచంద్రోదయమప్పుడు యాజకులు ఎలియాసిస్ పట్టణం నుండి ప్రతిష్ఠించబడిన వస్తువులను ఊరేగింపుగా ఏథెన్సులోని అక్రొపొలిస్ దగ్గరకు తీసికొని వెళ్తారు. మరునాడు ఆ ఉత్సవాలలో హంతకులను, దుర్మార్గులను ఆ గుంపులో నుండి ఏరివేస్తారు. తరువాత సముద్రస్నానం చేసి పందులను బలి అర్పిస్తారు" అని చెప్పాడు. సముద్రంలో అరమైలు దూరంలో ఓడ ఆగింది. ఎలూసియా రేవు నుండి పడవ వచ్చింది. దానిలో ఎక్కారు. ఇంకా పది మంది ఆ పడవలో చేరారు. ఎలూసి యా పట్టణమంతా పరిశుభ్రంగా అలంకరించబడింది. గ్రీకు నాగరికత అంతా ఇక్కడే ఉన్నట్లు అనిపించింది. "ఊరి మధ్యలో ఒక పెద్ద చావిడిలో మూడువేలమందికి పైగా పడతారు. అక్కడ అందరూ చేరిన తర్వాత తలుపులు వేయబడతాయి. పూజారి ఒకరు నేల సొరంగంలోనికి వెళ్ళి కొంతసేపటకి తిరిగి వచ్చేటప్పటికి రుద్రమూర్తియై పైకి వస్తాడు. రాత్రివేళ జరిగే ఈ ఉత్సవంలో అనేక వ్యంగ్య కార్యక్రమాలు జరుగుతాయి" అని చెప్పాడు అకయకు. "ఈ పూజలు ఎందుకొరకు జరిపిస్తారు?" అని అడిగాడు పౌలు. "సుఖజీవితం కొరకే కాక సుఖమైన మరణమూ ప్రాప్తించాలని" చెప్పాడు అకయకు. ఆ రాత్రి పట్టణంలో విశ్రాంతి తీసుకొని ఉదయాన్నే కొరింథుకు ప్రయాణం. మార్గమంతా చిన్నచిన్న రాతి కొండలమయం. కొంచెం ప్రొద్దు పెరగగానే రాళ్ళు వేడెక్కుతున్నాయి. కొన్నిచోట్ల ఒలీవచెట్ల వరుసలు కనిపించాయి. కొంతమార్గం సముద్రం ప్రక్కగా సాగింది. పదిమైళ్ళు నడిచేటప్పటికి మెగరా గ్రామము వచ్చింది. అక్కడ భోజనం చేసి విశ్రాంతి తీసుకొని మరునాడు కొరింథుకు ఇరవైఐదు మైళ్లు నడవవచ్చని ఆగారు. మెగరా గ్రామంలో యూదులెవరూ లేరు. సత్రంలో పండుకొని ఉదయాన్నే ప్రయాణం ప్రారంభించేటప్పటికి కొన్ని గుడిసెలు కనిపించాయి. అక్కడ చిన్న దేవాలయం ఉంది. అక్కడ ఆగి "ద్రాక్షారసం అమ్మే యింటి దగ్గర ఆగి ఆ దేవాలయం ఎవరిది?" అని అడిగాడు పౌలు. "అది దేవాలయం కాదు అక్కడ త్రవ్వితే నేలలో నుండి రక్తం వస్తుంది. అందుకని సీజరు అది కట్టించాడు" అని చెప్పాడు ఆ దుకాణం యజమాని. పౌలు ఆశ్చర్యంగా అటు చూసి, "ఎందుకు త్రవ్వేరు?" అని అడిగాడు. ఆ దుకాణం యజమాని డెబ్బై సంవత్సరాల వృద్ధుడు. పౌలును, అకయకును కూర్చోమని చెప్పి "మీ ఎడమ ప్రక్కన ఉన్న సముద్రాన్ని, అవతల ఉన్న అద్రియ సముద్రాన్ని కలిపితే ఓడలకు సముద్ర ప్రయాణం తేలిక చేయవచ్చునని మహా అలగ్జాండర్ ఇక్కడ కాలువ త్రవ్వించాలని యోచించి సాధించలేక పోయాడు. తర్వాత జూలియస్ సీజరు ఇప్పటికి తొంభై సంవత్సరాల క్రితం ఈ పని ప్రారంభించి నిలిపివేశాడు. ఎందుకంటే ఇక్కడ కాలువ త్రవ్వటం ప్రారంభించినప్పుడు అందులో నుండి నెత్తురు బయటకు వస్తుంది" అని చెప్పాడు. "ఇంతమంచి ఏర్పాటు ఆగిపోవటం దురదృష్టకరం" అన్నాడు పౌలు. "కాని ఇప్పుడు రోమా చక్రవర్తి మరలా ఈ(కాలువ) త్రవ్వకం ప్రారంభిం చాలని యోచిస్తున్నాడని అనుకుంటున్నారు" అని చెప్పాడు దుకాణం యజమాని.

| మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.



రెవ.డా॥ కె.జోసఫ్

# శాశ్వత రక్షణ

## (రక్షణ యొక్క శాశ్వత భద్రత)

ఆయన ద్వారా వెళ్ళే ప్రతి మనవి దేవుడు వింటాడు. యోహాను 11:42లో 'నీవు ఎల్లప్పుడును నా మాట వినుచున్నావని' అని కుమారుడైన క్రీస్తు తండ్రితో అన్నాడు. కనుకనే మనము క్రీస్తు ద్వారా చేసే మనవులన్నీ కూడ ఆయన అంగీకరిస్తాడు. ఆ విధంగా తన సంకల్పము చొప్పున మనము పరివర్తన కలిగి రూపాంతరము పొందిన బిడ్డలుగా దేవుని మహిమపరచుటకు ఆయనే మనలను ఏర్పరచుకున్నాడు. కనుక ఆయన రక్షణలోనే మనము ఉన్నాము. ఆనాడు ఇశ్రాయేలీయులను తన కొరకు ప్రత్యేక జనాంగంగా ఏర్పాటు చేసికొనినట్లు ఈనాడు క్రీస్తునందు విశ్వాసులు క్రీస్తునందు తండ్రియైన దేవునికి శాశ్వత బహుమానముగా ముందుగానే ఏర్పరచబడ్డారు. ఈ పూర్వ నిర్ధారణ దేవుని శాశ్వత చిత్తాను సారమే జరిగినది (ఎఫె.1:10-12). ఇదియుగాక విశ్వసించు మనము పొందబోవు సంపూర్ణ రక్షణకు వాగ్దానం చేయబడిన స్వాస్థ్యము పొందుటకు సంచకరువుగా ఇవ్వబడి మనలో ఇప్పుడు నివసించుచున్న పరిశుద్ధాత్మలో మనము ముద్రింప బడియున్నాము (ఎఫె.1:14).మనము క్రీస్తు యేసు సిలువలో కార్చిన రక్తము ద్వారా విమోచించబడి, విలువపెట్టి కొనబడిన దేవుని స్వాస్థ్యము లోనికి పరిశుద్ధాత్మ ద్వారా క్రీస్తులో ముద్రించ బడి అనగా భద్రపరచబడి యున్నామని స్పష్టమవుతుంది. కాబట్టి మన రక్షణ శాశ్వతముగా భద్రపరచబడి యున్నదని అర్థమవుతుంది (1కొరిం.6:20, ఎఫెసి.1:13,14). పూర్వ కాలంలో 'ముద్ర' చట్ట సంబంధమైన అధికారమును, యాజ మాన్యమును తెలియజేసేది. ఒక రాజు తాకీదు మీద తన ముద్ర వేశాడు అంటే అది రాజుగారికి చెందినది (స్వాస్థ్యము) అని అర్థము (ఎస్తేరు 3:12; యిర్మీ.32:11). కనుక క్రీస్తు నందు విశ్వసించినవారు, వారిలో నివసించుచు ఎప్పుడు వారిని వీడని పరిశుద్ధాత్మ అనే ముద్ర వలన దేవుని బిడ్డలుగా (స్వాస్థ్యముగా) నిర్ధారింపబడుచున్నారు (యోహాను 14:16; రోమా 8:16,23; 2కొరింథి.1:22, 1యోహా.3:24). మనము ప్రభువునందు ఆత్మలో ఏకమై వున్నాము (1కొరింథి. 6:11). మనలోని పరిశుద్ధాత్మయే మనము దేవుని సొత్తు అని చెప్పుటకు ఆయన ముద్రయైయున్నది (1కొరింథీ. 6:19,20).

ఈ మహిమకరమైన వాక్యభాగము ఎఫెసి.1:3-23 చదివితే మనకు బయలుపడే సత్యాలు, క్రీస్తులో మనకు అనుగ్రహింపబడిన ఆశీర్వాదములు ఏవనగా-

1. ఆత్మీయమైన ప్రతి మంచి ఆశీర్వాదము
2. జగత్ పునాది వేయకముందే క్రీస్తులో మనము ఏర్పరచబడుట.
3. కుమారత్వమునకు ముందుగా నిర్ణయించబడుట
4. పాప క్షమాపణ
5. సమస్త కార్యములు క్రీస్తునందు ఏకముగా సమకూర్చ బడి, దేవుడు సిద్ధపరచిన స్వాస్థ్యమును మనము పొందుట అనునది జగత్ పునాది వేయబడకముందే నిర్ణ యించబడుట.
6. ఆయన తన వాగ్దానము చొప్పున పరిశుద్ధాత్మలో మనలను ముద్రించుట.

ఆఖరుగా సమస్తము నింపుచున్న వాని శరీరములోని భాగమును సంపూర్ణతకు మనము మార్చబడుట. పూర్తి విమోచన అనగా జీవాత్మ సంపూర్ణ రూపాంతరము మరియు శరీరము మహిమ శరీరముగా పునరుత్థానము పొందుట (ఎఫెసి.1:22,23). ఆయన కరుణగల హస్తములలో ఎంత ప్రేమ, ఎంత కృప, ఎంత దయ, ఎంత భద్రత వున్నదో చూడండి. చెప్పనశక్యముకాని ఈ ఆశీర్వాదములన్నీ 'నేను కార్యము చేయగా త్రిప్పివేయగల వాడెవడు?' అని చెప్పిన మహా దేవుడు చేసిన కార్యములు కనుక ఎవ్వరూ వీటిని ఛేదించలేరు. నిజమైన విశ్వాసి ఎప్పటికి రక్షణను పోగొట్టు కొనడు. ప్రియులారా దేవుడు మన నిజమైన తండ్రి. ఆయన నామములో క్రీస్తు యేసునందు విశ్వసించిన వారందరూ

దేవుని వలన జన్మించిన వారే. ఈ జన్మ మనుష్యేచ్ఛల వలన నైనను, శరీర కోర్కెల వలననైనను కలిగినది కాదు. మహా దేవుడు తన సంకల్పము చొప్పుననే ఈ కార్యము చేసి యున్నాడు (యోహాను 1:12,13; యాకోబు 1:18; 1పేతురు 1:12). 'దేవుడే మనలను తిరిగి జన్మింపజేసెను' అనే బలమైన మాటను పేతురు తన పత్రికలో (1పేతురు 1:3) సెలవిచ్చారు. ఈ లోకపు తల్లిదండ్రులకు లోకరీతిగా జన్మించినవాడు అసలు పుట్టనే లేదు అని చెప్తే ఎంత హాస్యాస్పదంగా వుంటుంది? దేవుడు తన సంకల్పము చొప్పున తిరిగి జన్మించినవారు దేవుని బిడ్డలు కాదంటే కూడ అలానే వుంటుంది. దేవుని బిడ్డలు నశింపరు. బిడ్డ యొక్క బాధ్యతలేని అక్రమమైన నడవడిక వల్ల అతనికి రావలసిన హక్కులను తండ్రి నిరాకరి స్తాడేమోగాని, తనకు పుట్టిన బిడ్డను (కుమారత్వాన్ని) కాదనలేదు కదా. తన చిత్తానుసారముగా మనలను తిరిగి జన్మింపజేసిన సర్వశక్తుని కార్యము ఏ మానవుడు కొట్టివే యలేడు, త్రిప్పి వేయలేడు (యెషయా 43:13). తిరిగి జన్మించుట అనునది మానవుని చిత్తానుసారమగా గాని మానవుని శక్తినిబట్టిగాని జరుగలేదు. ఇకపోతే ఎవరు అంగీకరించెదరో, ఎవరు అన్న విషయం మాత్రం దేవునికి ముందే తెలుసు అన్నది సత్యం. ఈ విషయంలో మానవుడు స్వతంత్రుడు. అంగీకరించటం, అంగీకరించకపోవటం మానవుని ఇష్టం (1థెస్స. 1:6-9, 2:13; మత్త.2:37; యోహా. 5:39,40). ఏది ఉత్తమమో మనకు తెలియజేయబడింది. దేవుడు అనుగ్రహించిన ఈ ధన్యతను పొందవలసిన బాధ్యత మానవునిపై వుందన్న విషయం (యోహాను 1:12,13లో) చూడగలము. ఎందరు అంగీకరించుదురో వారందరూ ఆయన చిత్తానుసారంగా పుట్టినవారు. విశ్వసించిన ప్రతివాడు అనగా విశ్వసించిన వారందరూ నశింపక నిత్యజీవము పొందుదురు (యోహాను 3:16). పరిశుద్ధాత్మ శక్తినిబట్టి నూతన జన్మ నొందిన విశ్వాసులందరు నూతన సృష్టి (2కొరింథీ. 5:17). ఈ నూతన జన్మ అనునది క్రీస్తుకు ముందు లేదు. మన మనుష్య ఆత్మ దేవుని ఆత్మ చేత సంధింపబడి పునర్జన్మ నొందినపుడు అది నూతన సృష్టి (యోహాను 3:6). కాని పరిశుద్ధాత్మ అనుగ్రహించిన ఈ నూతన జన్మ అను వరమును విశ్వాసముతో ఉపయోగించుకొనే బాధ్యత మాత్రం మానవుని పై వున్నది. దేవుని ఆత్మ అనగా దేవుని బీజము మన ఆత్మలో ప్రవేశించుట ద్వారా మనము తిరిగి జన్మించాము. బీజము అనగా తేజము లేక స్పెర్మ్ (1యోహా. 3:9). 'స్పెర్మ్ అనునది గ్రీకు భాషలోని 'స్పెర్మ' అను మాట నుండి తీయబడినది. దీనినే బీజము లేక విత్తనముగా తర్జుమా చేయబడింది. పురుషుని యొక్క స్పెర్మ్ అనగా బీజము సంతానము కలుగ జేస్తుంది. అదే విధంగా దేవుని యొక్క (ఆత్మ యొక్క) స్పెర్మ్ (తేజము) మానవుని ఆత్మలో ప్రవేశించి దైవత్వాన్ని కలుగ జేస్తుంది. ఈ దేవుని తేజమే మన రక్షణలో, దేవునినే మన లోనికి తీసుకు వస్తుందని గట్టిగా చెప్పబడింది. త్రిత్వము (తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ)లో ఏకత్వమైయున్న దేవుని ఎరుగుటయే నిత్యజీవము (యోహాను 17:3). యేసుచేత ప్రేమించబడిన శిష్యుడు యోహాను ఆ త్రిత్వములో నుండి వచ్చిన వ్యక్తిని అనగా తండ్రి దగ్గర నుండి వచ్చి భూమి మీద ప్రత్యక్షమైన ఆ జీవమును, తానును తనతో వున్నవారును కన్నులారా చూచి, చేతులతో తాకి, చెవులతో విని కను గొన్నట్లుగా 1యోహాను 1:2లో తెలియజేశాడు. ఆయన ప్రత్యక్ష సాక్షి కనుక ఆ సాక్ష్యము సత్యము. యోహాను 14:6లో యేసు నేనే జీవము అని సెలవిచ్చాడు. 1యోహాను 5:20లో ఆయన (యేసుక్రీస్తు) నిజమైన దేవుడు నిత్యమైయున్నాడని (ప్రత్యక్షసాక్షి) వ్రాశాడు. హెబ్రీ. 9:14లో ఆత్మను నిత్యుడగు ఆత్మ అని సంబోధించబడింది. యోహాను 17:3లో సత్యమూర్తి అయిన దేవుని ఆయన పంపిన యేసుని ఎరుగుటయే నిత్యజీవ మని ఆయన సెలవిచ్చాడు. కనుక మూర్తీభవించిన దేవుని ఎరుగుటయే నిత్యజీవము. ఉదాహరణకు ఏ వ్యక్తి అయినా ఆత్మ రూపముగా నీలో ప్రవేశిస్తే (పరకాయ ప్రవేశం) అతని ఆత్మ నీలో వుండి నిన్ను అతనివలె ప్రవర్తింపజేస్తుంది. అదే విధంగా దేవుని ఆత్మ మనలో వుంటే ఆ ఆత్మే మనలను ఆయన కిష్టులుగా నడిపిస్తుంది. ఆయన ఆత్మ లేకపోతే మనము ఆయన వారము కాము రోమా 8:9 ఆయన ఆత్మ నశించునది కాదు మనము నశించువారము కాము. సత్యమూర్తి అయిన పరిశుద్ధాత్ముడు మానవ ఆత్మలో ప్రవే శించుటే నిత్య జీవము. మన ఆత్మతో పరిశుద్ధాత్ముని అతి ప్రధానమైన ఈ సజీవ సహవాసంతో మనం ప్రభువుతో ఏకాత్మ గలవారమై యున్నాము (1కొరింథీ. 6:17). ఈ కలయికలో అతి ముఖ్య మైనది బీజము దేవుని బీజము. ఇది అక్షయ బీజము కనుక నాశనము కానిది. నిరంతరము జీవించునది. నిరంతరముగా నిలిచియుండునదైన దేవుని వాక్యమే దీని ఉనికి (1పేతురు 1:23).

**(ఇంకావుంది)**

# జ్ఞానము కలిగిన స్త్రీ



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును అని దేవుని వాక్యము చెప్పుచున్నది. జ్ఞానమునకు చెవి యొగ్గి హృదయ పూర్వకముగా తెలివికైమొఱ్ఱ పెట్టి వివేచనకై మనవి చేసి వెండిని వెదకినట్లు వెదకి హృదయమందు భయభక్తులు కలిగి యుంటే ఆయనను గూర్చిన జ్ఞానము నీకు లభించును. ఆయన జ్ఞానమిచ్చువాడు. పూర్ణ హృదయముతో దేవుని యందు నమ్మకముంచి తన స్వబుద్ధితో నడవక తన ప్రవర్తన అంతటియందు దేవుని చిత్తానికి ఆయన అధికారానికి ఒప్పుకొన్నచో జ్ఞానము సంపాదించుకొందువు. జ్ఞానము సంపాదించిన స్త్రీ ధన్యురాలు. జ్ఞానము కలిగిన స్త్రీ ఘనతను బుద్ధిని, దేవుని యెడల భయమును సంపాదించుకొనును. జ్ఞానముగల స్త్రీ ఇల్లుకట్టును.

గృహం కట్టుకొనిన స్త్రీ ఎంతో ఓర్పు, సహనం, ప్రార్థన కలిగి తన కుటుంబాన్ని జీవమార్గంలోకి నడిపించును. జ్ఞానము కలిగిన స్త్రీ ప్రభుని ప్రేమించును జాగ్రత్తగా వెదకి ఆయనను కనుగొని ఆయన చిత్తము లేనిది ఒక్క అడు గైనను ముందుకు వేయదు. తన జీవిత అవసరతలయందు దేవుని వాగ్దానాలను స్వతంత్రించుకొని అనుభవిస్తుంది. దేవుని ప్రేమించి ఒక ఆస్తిపరురాలుగా ఉండి తన విధులను నింపుకొంటుంది. జ్ఞానము గల స్త్రీ మౌనముగా ఉండును. ఇతరులను రక్షించును. జ్ఞానము సంపాదించుకొనుటకు మనము దేవుని మాటలకు లోబడాలి, ప్రార్థించాలి. వాక్యము చదివి ప్రభువు మాట గైకొనాలి. విశ్వాసమనే డాలు, వాక్యమనే ఖడ్గము, రక్షణ అనే శిరస్త్రాణము ధరించుకోవాలి జ్ఞానముతో ఇల్లు కట్టుకొనేలా చెయ్యి ప్రభువా అని అడుగుచు దేవుని సన్నిధిలో యధార్థత కలిగి జీవించాలి.

జ్ఞానము కలిగిన స్త్రీ తన బిడ్డల కొరకు రేయి మొదట జామునలేచి నీళ్ళు కుమ్మరించునట్లు తన హృదయాన్ని కుమ్మరించి ప్రార్థిచును. ఒక్కొక్క బిడ్డ నిమిత్తము ఉపవాస ముండి బిడ్డల నడవడిక గమనిస్తూ హెచ్చరించును. తన బిడ్డలను ప్రభువు త్రోవలలో నడిపించును. జ్ఞానము కలిగిన స్త్రీ తన ఇంటి వారి నడతలను బాగుగా కనిపెట్టును. పనిచేయకుండా భోజనము చేయదు. తన భర్తను ప్రేమించును. ప్రేమతో తన భర్త దోషములను కప్పును. ప్రేమతో సహించును. ప్రేమతో ఓర్చుకొనును. ప్రేమతో తాళుకొనును. తన జీవితాంతం నమ్మకస్థురాలై జీవించును. ప్రభువునకు వలె అన్ని విషయములలో తన భర్తకు లోబడును. సరియైన సాటియునైన గుణమును అలంకారము కలిగియుండును. భర్త చేసే మంచి పనులను పొగిడి, అన్ని సమయములలో భర్తను ఆదుకొని ఆదరించును. భర్తతో బిడ్డలతో కలిసి ప్రార్థనలో కూర్చుండి ప్రభువుని స్తుతించును.

యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడ బడును. ఆమె చేసే ప్రతి పనిని బట్టి దానికి ప్రతిఫలం పొందును. గవునుల యొద్ద ఆమె కొనియాడబడును. అపరంజిని సంపాదించుట కంటె జ్ఞానము సంపాదించుట ఎంతో శ్రేష్టము. వెండిని సంపాదించుట కంటె తెలివిని సంపాదించుట ఎంతో మేలు అని ఎరిగి తన కుటుంబమును జ్ఞానముతో శ్రేష్టముగా కట్టుకొనుచు దేవుని మేలులను పొందును. జీవం కలిగిన దేవుని స్తుతిస్తూ తన గృహమును కాపాడుకొనును. స్త్రీలారా ప్రభువు ఇచ్చు జ్ఞానముతో మన గృహములను కట్టుకుందాము. దేవుడు మీకు సహాయము చేయునుగాక! ఆమెన్.

# మోడ్రన్ క్రైస్తవ్యం

ఫార్వార్డ్ అయ్యాం మనం అన్ని విషయాలలో
క్విక్ అండ్ ఈజీ మెథడ్స్‌లో మరచిపోయాం కష్టం....
అన్నింటిని అరచేతిలో చూపించే బుల్లి యంత్రం మన నేస్తం...
మనం, పరిశుద్ధ గ్రంధాన్ని చేతిలో మోయలేని సుకుమారులం...
మొబైల్లో వాక్యాన్ని వెతుక్కునే జ్ఞానవంతులం...
చర్చిలో రెండు గంటలు గడిపే తీరికలేని బిజీ పక్షులం
యూట్యూబ్‌లో ప్రసంగాలు వినే మోడ్రన్ భక్తులం...
నిజమైన సేవ చేస్తూ ఆస్తులు పోగు చేసుకోలేని
పేదసేవకుడ్ని ఛీత్కరించుకుంటాం...
దేవుని పేరుతో గారడీలు చేసే హైఫై బ్రదర్స్‌ని ఆరాధిస్తాం...
నిజమైన ఆరాధనని ఎప్పుడో మరిచిపోయాం....
వెర్రివేషాలు, కుప్పిగంతులే దేవున్ని మహిమపరచడమని భ్రమిస్తున్నాం...
పదివేలు కట్టి ఆశీర్వాదాలు ఆశిస్తున్నాం, పథకాలలో చేరి
పరలోక స్థానాలు సంపాదించుకోవాలనుకుంటున్నాం....
ఉద్యోగం రావడానికో రేటు, వివాహం జరగడానికో రేటు
అప్పులు తీర్చుకోవడానికో రేటంటూ పాస్టర్ల ద్వారా దేవుడికి లంచం ఇవ్వచూస్తున్నాం...
స్వస్థతలు, దీవెనలు, ఆశీర్వాదాలకే మన ఓటు
రాకడ, రక్షణ, ఉగ్రతను గూర్చిన బోధ మనకు చేదు...
దేవుని కన్నా దేహానికి, ఇహలోక అధికారులకు పనులకే మన ప్రాధాన్యం,
ఆరాధన సమయంలో కూడా సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేయలేని నిర్లక్ష్యం
సాటి సహోదరుని బలహీనతలను హేళన చేస్తాం
దేవుని ప్రేమ మాలో పరిపూర్ణమైనదని బీరాలు పలుకుతాం....
వెనుకబడిన ఆత్మలకోసం, పాడైపోయిన ప్రాకారాల కోసం మోకాళ్ళూని ప్రార్థించం...
పరలోకము నా దేశము అని ఎలుగెత్తి పాడతాం...
కానీ మిత్రమా, న్యాయాధిపతియైన దేవుని తీర్పులో
నీ వేషధారణ బయటపడుతుందని,
దానికి శిక్ష నరకమనే డస్ట్‌బిన్ అని గుర్తుంచుకో...
ఇకనైనా లోకానుసారంగా కాక నిజమైన క్రైస్తవునిగా మార్పునొందు...

సి.షెఫెలా, దొనకొండ, ప్రకాశంజిల్లా

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

విద్యను అమ్ముతున్న కాలంలో విద్యాదానం చేస్తున్న

# I.E.R.F. మిషన్ విద్యా సంస్థలు

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

కృపాదానంగారి వీధి, క్లాపేట, 6వ లైను, ఒంగోలు

బీద బడుగు వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు గొప్ప సదవకాశం. త్వరపడండి I.E.R.F. సంస్థ గత 40 సంవత్సరాలుగా పేద బడుగువర్గాల అభ్యున్నతి కొరకు విద్యారంగంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టి రెసిడెన్షియల్ స్కూల్‌తో సమానంగా విద్యను అందిస్తుంది. గత ఏడాది మా U.C.L.I. స్కూల్‌నందు 10వ తరగతిలో 95% ఉత్తీర్ణత. అంతమాత్రమే కాక ఈ సంస్థలో చదివిన వారికి దైవానుగ్రహం కూడా మెండుగా లభిస్తుందని చెప్పటానికి ఋజువు ఈ సంస్థలో చదివిన వారు అనేకులు విదేశాలలో (అమెరికాలో) ఉద్యోగం చేస్తూ ఉండటం గమనార్హం. ఈ విధంగా పేద బడుగు వర్గాల అభ్యున్నతిని సాధిస్తున్న I.E.R.F. సంస్థ గత 4 సంవత్సరాలుగా 1,2,3 తరగతులకు ఉచితముగా కాన్వెంట్ స్థాయిలో ఇంగ్లీషు బోధన మొదలుపెట్టింది. పై క్లాసుల వారికి కూడా అతి తక్కువ ఫీజుతో ఇంగ్లీషు బోధన కలదు. టీచర్స్ ఇంగ్లీషు మాతృభాష అయిన ఇంగ్లండు దేశపు వారు కావటం ఇంకొక ప్రత్యేకత. మా స్కూలునందు ఎలిమెంటరీ పిల్లలు సైతం ఇంగ్లీషు మాట్లాడము గమనార్హం.

## మా స్కూలు ప్రత్యేకతలు

★ అన్ని తరగతుల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు.
★ 1,2,3 తరగతులకు ఇంగ్లండ్ దేశపు యువతులచే ఉచిత ఇంగ్లీషు బోధన.
★ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం మరియు ఒక జత యూనిఫాం ఉచితంగా ఇవ్వబడును.
★ విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా ఉచిత హాస్టల్ సౌకర్యం కలదు.
★ కులమత సంబంధం లేదు ఎవరైనా బీదవారుగా ఉన్నవారు మా హాస్టల్‌లో చేరవచ్చును.
★ 1,2,3 తరగతులకు A/c Class Room సౌకర్యం కలదు.
★ ఎలిమెంటరీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయం మరియు ఫ్యామిలీ సపోర్టు కలదు.
★ స్కూల్లో చదువుతున్న పిల్లల తలిదండ్రులకు కష్టకాలంలో వైద్య, ఆర్థిక సహాయము కొరకు కృషి చేయబడును.
★ బాలికలకు ఉచితంగా G.N.M. నర్సింగ్, INTER శిక్షణ ఇప్పించబడును.
★ B.Sc. నర్సింగ్ వారికి స్వల్ప ఫీజులతో శిక్షణ.
★ 1 నుండి 10 వరకు అడ్మిషన్లు మే 6 నుండి మొదలగును. సీట్లు పరిమితం విచ్చేయండి.

మీ పిల్లల చక్కని భవిష్యత్ కొరకు, ఉన్నత విద్యాబుద్ధుల కొరకు, చక్కని క్రమ శిక్షణ కొరకు ఐ.ఈ.ఆర్.ఎఫ్. సంస్థలో చేర్పించండి.

సీట్లు పరిమితం కనుక ముందుగా సీటు రిజర్వ్ చేసుకొనవలెను.

ఇట్లు

రెవ.డా॥ జోసఫ్ కొడవటికంటి, కరస్పాండెంట్

సెల్ : 9676340371, 9704255416

13

# దేవుడు-సిరి

సర్వ సృష్టిని తన మాటతో చేసిన దేవుడు మానవుని– ఆ సృష్టికి రాజుగా, దానిని అందున్న సమస్త జీవరాశిని ఏలుటకు తన స్వహస్తములతో నిర్మించాడు. మానవ శరీర నిర్మాణమును గురించి లోతుగా ఆలోచిస్తే అంత కంటే ఆశ్చర్యకరమైనది ఏది కనబడదు. మన శరీర నిర్మాణాన్ని గురించి మనం ఎంతో ధ్యానము చేస్తే దేవుని యొక్క బుద్ధి బహుళ్యములు కొంత వరకు మనకు అర్థం అవుతాయి. దేవుడు మానవుని ఈ లోకములో సృష్టించి సంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యవంతమైన శరీరము కలిగి జీవించటానికి చేశాడు. కాని మానవుడు దుఃఖాలతో, లేమిలో జీవించటానికి చేయబడలేదు. చనిపోయిన తర్వాత పరలోకరాజ్యములో చేరటానికి మాత్రమే మనం సృజింపబడలేదు. ఈ లోకములోనే పరలోకము మన మధ్యలో ఉన్నదని యేసుప్రభువు చెప్పాడు. మనుషులు సుఖానికి, సంతోషమునకు డబ్బు మాత్రమే మూలము అని నమ్ముతారు. దేవుడు ఈ లోకములోనే మనకు ఇచ్చే చెప్పనశక్యమును, మహిమానందకరమైన జీవితాన్ని చూడలేరా!

బైబిల్‌లోని దేవుని వాగ్దానాలన్ని ఈ లోకంలో జీవించి యున్నప్పుడే మనం అనుభవించడం దేవుని చిత్తము. మోషే ఇశ్రాయేలీయులతో 'మీరు మీ దేవుడైన యెహోవా బిడ్డలు గనుక' అంటున్నాడు. ఏ తండ్రి తన బిడ్డలు దుఖఃములోను, లేమిలోను, అప్పులలోను ఉండటానికి అనుమతించడు. మరల (ద్వితీయో. 15:6.) ఏలయనగా నీ దేవుడైన యెహోవా నీతో చెప్పియున్నట్లు నిన్ను ఆశీర్వదించును గనుక నీవు అనేక జనములకు అప్పిచ్చెదవు గాని, అప్పు చేయవు. అనేక జనములను ఏలుదువు గాని, వారు నిన్ను ఏలరు అన్నాడు. బైబిల్‌లో ఏ వచనమైనను మాటవరసకు చెప్పబడలేదు. అయితే దేవుడు సర్వసృష్టిని చట్ట ప్రకారం చేసాడు, నడిపిస్తున్నాడు. ప్రతి దీవెన మనం పొందవలెనంటే మన జ్ఞానముతోను, మన యుక్తితోను పొందలేము. ఈ లోకములో మన జీవితమంతా డబ్బుతో ముడిపడి ఉన్నదనుకొని, అదే తమ జీవనము అనుకొని దాని వెంబడి మనోవాక్కయ ఖర్మ ప్రయత్నిస్తున్నారు. యేసుప్రభువైతే కాబట్టి మీరు **ఆయన రాజ్యమును, నీతిని మొదట వెదకుడి** అప్పుడు (మనం డబ్బుతో కొనేవి, కొనలేనివి అన్నియు) మీకు అనుగ్రహింప బడును. బీద విధవరాలు అందరికంటే ఎక్కువ వేసెనని మీతో చెప్పుచున్నాను. వారందరు తమకు కలిగిన సమృద్ధిలో నుండి కానుకలు వేసిరి కాని ఈమె తన లేమిలో తనకు కలిగిన జీవనమంతా వేసెనని వారితో చెప్పెను. యేసు ప్రభువు ఆమె హృదయానికి, ఆమె కానుకకు సర్టిఫికేట్ ఇచ్చిన తర్వాత, ఆమె ఆశీర్వదించబడిన జీవితము ఎలా ముగిసిందో మనకు వ్రాయబడలేదు.

ధనము విషయమే కాదు, మనిషి శరీర జీవితమునకు ముఖ్యమైన ఆహారము విషయములో కూడ (ద్వితీ. 8:3) **ఆహారము వలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతిమాట వలన నరులు బ్రతుకుదురని** నీకు తెలియజేయుటకు ఆయన నిన్ను అణచి నీకు ఆకలి కలుగజేసి నీవేగాని, నీ పితరులే కాని ఎన్నడెరుగని 'మన్నా'తో నిన్ను పోషించును. శరీర ఆరోగ్య విషయమైతే అని మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధేయులై ఆయన కట్టడలన్నిటిని అను సరించి నడచిన యెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో ఏదియు మీకు రానియ్యను; **నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే** అనెను. బైబిలులోని ఏ అక్షరానికి మానవ మనస్సు కామెంటరీ పనికిరాదు. అది (బైబిలు) అంతే అక్షర సత్యము. కాబట్టి మన జీవనమంతా ఆయన వలననే జీవిస్తుంది. ఆయన ద్వారానే ఫలిస్తుంది. మన జీవితము ఈ లోకము అనే సంద్రంలో సరిగా ఫలించాలి అంటే చుక్కానిలా యేసయ్య ఉండి తీరాల్సిందే. ధనమున్నా లేకపోయినా యేసయ్య ఉంటే ఆ ఫలింపు నిజమైనది.

# సాక్ష్యము

గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం నర్సరావు పేటకు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న పొనుగుపాడు గ్రామము మా స్వగ్రామము. మా ఊరిలో అధిక జనాభా వ్యవసాయము చేసి జీవిస్తారు. మా తండ్రిగారు, వారి పితరులు అందరూ వ్యవసాయం చేసి జీవించారు. మాకు మాగాణి మెట్ట కలసి పది ఎకరాలు ఉంది. మా తండ్రిగారు గుజ్జెం శేషారాయుడు మా తల్లిగారు నాగేశ్వరమ్మ. మేము ముగ్గురు సంతానం. మా అక్క పద్మావతి, నా పేరు రమేష్‌బాబు, తమ్ముడు సత్య నారాయణ. చదువు విలువ తెలియదు. నేనొక్కడినే చదువు కున్నాను. మా వూరి జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదివి నరసరావుపేటలో కాలేజీ చదువు సాగించాను.

నా పన్నెండవ ఏట నుండి నాలో కమ్యూనిస్టు భావాలు తలెత్తాయి. అందువల్ల కాలేజి చదివేటప్పుడు పార్టీ విషయం గోడల మీద వ్రాసేవాడిని. నా స్నేహితులతో కలసి పార్టీ మీటింగులు పెట్టేవాడిని. మా తండ్రిగారు నా విషయంలో చాలా అసహనంగా ఉండేవారు. చిన్నతనం నుండి బొమ్మలు గీయటం, రకరకాలుగా అక్షరాలు వ్రాయటం, ఫోటోలు తీయటం అంటే ఇష్టం.

మా తండ్రిగారు వ్యవసాయం చేస్తూనే వేదాలు వల్లించే వాడు. మంత్రం, తంత్రం చేసేవాడు. రామభక్తుడని ఆయనకు పేరుంది. పెళ్ళిళ్ళు చేసేవాడు, కవిత్వం చెప్పేవాడు. నాకు అయిదవ సంవత్సరంలోనే పాము మంత్రం నేర్పించాడు. నన్ను అన్ని విషయాల్లో ఆయనవలె వుండాలని కోరేవాడు. అందుకని వ్యవసాయం చేయమని నన్ను పిలిచేవాడు. మా అక్కకి పెళ్ళి అయిపోయిన తరువాత నన్ను చదువు మాని వ్యవసాయం చెయ్యమన్నాడు. మా తండ్రితో కుదరలేదు. కష్టపడి పని చేయకపోతే ఇంట్లో స్థానం లేదన్నాడు. మా ఊర్లోనే మాకొక పాత ఇల్లు ఉంది. దానిని బాగు చేసికొని అందులో ఫోటో స్టూడియో పెట్టి వేరుగా ఒంటరిగా జీవించసాగాను. ఆరునెలల తర్వాత తండ్రి పిలిచినా పోలేదు. ఆ విధంగా మూడు సంవత్సరాలు గడచిపోయాయి. నా స్టూడియో ప్రక్కన కొరిటాల వెంకటేశ్వర రావుగారి కుటుంబం నివసిస్తున్నారు. వారు నన్ను ఎంతో ఆదరించారు. వారికి ముగ్గురు ఆడపిల్లలు. మాధవి, మల్లేశ్వరి, పద్మావతి. అందరూ చదువుకుంటున్నారు. నాకు 26 సంవత్సరాల వయస్సులో మల్లేశ్వరి, నేను వివాహం చేసుకోవాలనుకున్నాము. అయితే మా యింటి వారు, మా చుట్టాలు ఈ పెళ్ళికి ఒప్పుకోలేదు. అయితే ఒక సంవత్సరం తర్వాత ఒప్పుకున్నారు. 1989 మే 14న మల్లేశ్వరితో నా వివాహం జరిగింది. మా తండ్రిగారు కొంత ధన సహాయం చేసిన తర్వాత నేతాజి ఫోటో స్టూడియోని ప్రారంభించాను. మా తండ్రిగారు అస్వస్థులైనారు. అప్పుడు ఆస్తి పంపకాల విషయం ప్రస్తావన వచ్చింది. ఆస్తి పంపకంలో మా తండ్రి గారు తనకు సహాయకుడిగా ఆయనను అంటిపెట్టుకొని యున్న నా తమ్ముని పక్షము వహించి నాకు అన్యాయము చేసినట్లుగా నేను భావించాను. అందువల్ల మా మధ్యలో విభేధాలు పెరిగాయి.

ఒకసారి పొలములో నాకు, మా తమ్ముడికి, మా తండ్రికి ఘర్షణ జరిగి నేను గాయపడి పొలములో పడిపోయాను. ఈ సంగతంతా చూసిన గుడికందుల మోషే అనే దేవుని బిడ్డ నన్ను ఆదరించాడు. మోషే రజకుల కులములో పుట్టి అన్యునిగా ఉండి యేసునామమున రక్షణ పొంది తను తన సంపాదన చూసుకుంటూనే అనేకులకు యేసుని అందించే వాడు.

మోషే నాతో మాట్లాడుతూ 'నీ కొరకు నేను చాల ఆలోచించాను. 'రమేష్ నాకు కావాలి, రమేష్ కొరకు నువ్వు ప్రార్ధన చెయ్యి' అని యేసు చెప్పాడు. కనుక నువ్వు యేసును గురించి తెలుసుకో' అని నాకు ఒక క్రొత్త నిబంధన ఇచ్చాడు. నేను అది చదవటం ప్రారంభించాను. నాకు యేసును గురించి చెప్తున్నంతసేపు నా మనసు నెమ్మదిగా ఉండేది. మోషే వెళ్ళిపోయిన తర్వాత నిరుత్సాహంగా ఉండేది. నేను బహిరంగంగా బైబిలు చదవటానికి కాని, ప్రార్ధనలకు ఎక్కడికైనా వెళ్ళటానికి కాని భయపడేవాడిని. మా కులస్తులకు భయపడేవాడిని. మోషే వాక్యము చెప్పేటప్పుడు ఇంటి తలుపులు వేసేవాడిని.

నేను ప్రజలకు యేసు విషయంలో భయపడటం చూసి మోషే తన సాక్ష్యము ఇలా చెప్పాడు.

నా అసలు పేరు శ్రీను. మా తల్లిదండ్రులు యేసును నమ్ముకొని కులం వారి వలన చాలా బాధలు శ్రమలు అనుభవించారు. నాకు 14వ సంవత్సరములో మెదడు వాపు వ్యాధి వచ్చింది. నర్సరావుపేటలోని మట్టి పెద్దయ్య హాస్పటల్లో చేర్చారు. అక్కడ 14 రోజులు ముక్కులో గుండా ద్రవ ఆహారం పెట్టించి వైద్యం చేయించినా చనిపోయాను. తెల్లవారి నాలుగు గంటలకు చనిపోతే డాక్టరుగారు శవాన్ని ఇంటికి తీసుకొని వెళ్ళమని తన ఇంట్లోకి వెళ్ళిపోయాడు. అయితే మా అమ్మ తను ఒంటరిగా ఇంటికి వెళ్ళి దేవుని ప్రార్థించి ఉదయం 11 గంటలకు డాక్టరుగారి దగ్గరకు వెళ్ళి 'అయ్యా నా కుమారుని మరోసారి పరీక్షించండి, మా యేసయ్య చనిపోయిన లాజరును మూడు రోజుల తర్వాత మరలా బ్రతికించాడు. నా కుమారుని కూడా బ్రతికిస్తాడు' అని చెప్తే, ఆయన ఆమెను పంపివేస్తుంటే ఆమె డాక్టరును బ్రతిమాలి 'అయ్యా నేను మీ గుడ్డలు చాలాకాలంగా ఉతుకుతున్న మీ చాకలిని. కనీసం అందుకు కృతజ్ఞతగా అయినా నా కుమారుని ఒక్కసారి పరీక్షించండి' అని డాక్టరు కాళ్ళు పట్టుకొని ఏడ్చింది. డాక్టరు మరలా హాస్పిటల్‌కి వచ్చి శ్రీను చెయ్యి పట్టుకొని నాడి చూచి 'చచ్చిపోయాడు' అని చేయి వదలి వెళ్ళటానికి వెనుతిరిగి వాకిలి వద్దకు వచ్చి అటు చూస్తే శవం చెయ్యి కదిలింది. డాక్టరు వెనక్కు వచ్చి పరీక్షించి 'నీ దేవుడు గొప్పవాడమ్మా. చనిపోయిన నీ కొడుకును ఏడుగంటల తర్వాత మళ్ళీ బ్రతికించాడు' అని చెప్పి బజారులో ఒక మాత్ర కొనుక్కు రమ్మని వైద్యము ప్రారంభించాడు. తర్వాత నాకు ఒక సంవత్సరం మళ్ళీ మాటలు నేర్పించి బాగు చేశారు. కనుక - రమేష్ యేసుప్రభువు శక్తిగల జీవముగల దేవుడు. నువ్వు ధైర్యంగా నిలబడు' అని చెప్పాడు.

నేను యేసుని హృదయంలో విశ్వసించాను కాని నా తండ్రి మీద, తమ్ముని మీద నా పగ రోజురోజుకు పెరుగు తున్నది. నా బొడ్లో కత్తి పెట్టుకొని తిరిగే వాడిని. ఎప్పుడైనా వీలు దొరికితే వారిద్దరిని చంపాలని నిశ్చయించుకొని గడ్డం పెంచటం ప్రారంభించాను.

గుంటూరు పట్టణంలో జాకబ్‌గారనే క్రైస్తవ సంస్థ అధిపతి, అమెరికా వారిని పిలిపించి మీటింగులు పెట్టించాడు. ఆ మీటింగులకు వెళ్దామని మోషే నన్ను ప్రేరేపించాడు. నేను కూడా వెళ్ళాలని నిశ్చయించుకొన్నాను. కాని నా పొలములో వరి కోతకు వచ్చింది. అప్పుడు మోషే సుబ్బారావు అనే యేసుని ఎరిగిన మరొక యౌవనస్తుడు నాకు కోత పనిలో సహాయపడి ముగించి గుంటూరు ప్రయాణమయ్యారు.

మా యింటికి వచ్చారు. మీటింగులకు వెళ్తున్నారా? అని నేను అడిగాను. నేను రావడం లేదని వారు ఆశ్చర్య పోయారు. నా ప్రక్కనున్న నా భార్య, అదేంటి మిమ్మల్ని మీటింగులకు తీసికొని పోవాలని వీరు ఇంత కష్టపడితే అలా అంటారేంటి అన్నది. అప్పుడు మధ్యలో ఒక స్త్రీ కలుగ జేసుకోవడం నాకు కోప కారణమై చేతిలో బైబిలు ఆమె ముఖానికి తగిలేటట్లు విసరికొట్టి నేను మంచం మీద పడిపోయాను. ఈ హఠాత్పరిణామానికి మోషే, సుబ్బారావు ఇద్దరు వారి ఇండ్లకు వెళ్తే ఆ రాత్రంతా నిద్రపట్టలేదు. నేను ఆరేళ్ళ బాలుడినైనట్లు, నా తలవెంట్రుకలన్నీ లేచి నిలబడి నట్లుగా అనిపించింది. తెల్లవారగానే లేచి మోషే, సుబ్బారావుతో కలసి మీటింగుకు గుంటూరు వెళ్ళాను.

మూడవరోజు మీటింగులు బిల్‌పైపర్ అనే అమెరికన్ ప్రసంగిస్తు.... 'ఒక ప్రదేశములో ఒక పాస్టరు మంచి సేవ చేస్తుండగా ఆయనకు వ్యతిరేకముగాచాలమంది పోగై ఈ క్రైస్తవమత ప్రచారకుని చంపాలి అని అనుకొని పాస్టరు గారింటికి రాత్రి జామున వెళ్ళారు. పాస్టరు గారింటి తలుపు తట్టుచుండగా తన పసివాడైన కుమారుని ఎత్తికొని ఇంటి తలుపు తీయగానే ఆయనను కత్తితో పొడిచారు. ఆయన తన చేతిలోని కుమారుని తన భార్య చేతికిచ్చి చనిపోతూ 'నన్ను పొడిచిన వారిని క్షమించుము' అని చెప్పాడు.

ఈ ప్రసంగము వింటున్న నా మీదకు బలమైన శక్తివంటిది ఆవరించింది. నేను వెంటనే లేచి బయటకు వస్తుంటే నా ముఖంలోని మార్పు గమనించిన మోషే, సుబ్బారావు నా వెంట వచ్చారు. కాని నేను చాలా వేగంగా సాగిపోతున్నాను. కొందరు సువార్తికులు కూడా నా వెంట వచ్చి తమ చేతిలోని బైబిలు నా తల మీద పెట్టి ప్రార్థించ నారంభించారు. అప్పుడు నేను మామూలు మనిషినయ్యాను.

ఆ మధ్యాహ్నం ప్రార్థనలో ఆత్మ నా మీదకు వచ్చి నీ

పాపాలు ఒప్పుకో అని తొందర చేస్తుంది. అప్పుడు నేను నా సంగతి మోషేకి చెప్పి. మా ఊరు ఒంటరిగా వచ్చి నేరుగా మా తండ్రి ఇంటికి వెళ్తుంటే మూడు సంవత్సరాల తర్వాత తండ్రి ఇంటికి వస్తున్న నన్ను అందరూ వింతగా చూడ సాగారు. మా తండ్రి ఇంటిలో మా నాయనమ్మ, మా అమ్మ, మా తమ్ముడు, మా నాన్న ఉన్నారు. వాళ్ళ దగ్గరకు వెళ్ళి ఏడుస్తూ నా తప్పులు క్షమించమని అడిగాను. అక్కడ నుండి ఇంటికి వచ్చి ప్రార్ధిస్తుంటే నా చిన్నతనపు పాపాలు అన్నీ నా ఎదురుగా ఉన్నాయి. ఒక స్వరము నా తప్పిదాలను ఒప్పుకోమని చెప్తుంది. మరొక స్వరము వీటిని ఒప్పుకోవద్దు అని చెప్తుంది. నా శరీరానికి శ్రమ, నా హృదయానికి ఆనందం కలిగాయి.

ఒక మధ్యాహ్నం పొలాలలో ప్రార్ధన చేసుకోవడానికి వెళ్తుంటే కంది చేలో అపస్మారకము వచ్చి పడిపోయాను. జనం నాకు మూర్ఛ వ్యాధి వచ్చిందనుకున్నారు. ఆరు నెలల వయస్సున్న నా కుమారుని దేవుని సేవకి సమర్పించుకున్నాను. అంతకు ముందు బైబిలు అంతగా చదువలేదు. ఇప్పుడు బైబిలు చాలా ఆశగా చదివి, ప్రార్ధించేవాడిని. మోషే, సుబ్బారావులు నా ఇంటి ముందు ప్రార్ధన కూడిక పెట్టించారు.

కూడిక అయిన తర్వాత అందరూ వెళ్ళిపోయారు. నా గదిలోకి వెళ్ళి, 'నాయనా నేను కమ్యూనిష్టును. ఏదైనా చూస్తేనే కాని నమ్మను. నువ్వు నాకు దర్శనమివ్వు. లేకుంటే నాకు శక్తి రాదు' అని ప్రార్ధన చేస్తున్నాను. అకస్మాత్తుగా నా గదంతా వెలుగు మయమైంది. తెల్లని వెలుగు. ఆ వెలుగు నుండి 'నీవు నన్ను చూడలేవు. నీ నోటి ద్వారా నేను నిన్ను వాడుకుంటాను' అని వినిపించాయి.

అప్పటి నుండి దేవుని వాక్యము ప్రకటిస్తున్నాను. ఎవరినైనా నేను కలసికొనినప్పుడు వారి పాపాలన్నీ నాకు కనబడుతుండేవి. నేను వారికి చెప్పినప్పుడు వారు నన్ను కొట్టేవారు. అప్పుడు నేను మా మామ అంటే మల్లేశ్వరి తండ్రి దగ్గరకు వెళ్ళి 'ఇక్కడ ఉండటం కష్టం నన్ను ఎక్కడికైనా తీసుకొనివెళ్ళు ఇక్కడే వుంటే నీ కూతురు తాళి తెగిపోతుంది' అన్నాను. అప్పుడు ఆయన 'తెగిపోతే తెగిపోయింది ముందు నువ్వు ఇక్కడ నుండి వెళ్ళు' అన్నాడు.

ఆ సమయంలో పెదనందిపాడు నుండి నా మేనమామ చాగంటి శ్రీనివాసులుగారు వచ్చారు. ఆయనతో 'నన్ను ఇక్కడ నుండి తీసికొని వెళ్ళు' అన్నాను. ఆయన నన్ను తనతో తీసికొని వెళ్తుండగా, నాకు మతిభ్రమణం అని మా తండ్రి, తమ్ముడు, బంధువులు కలసి నన్ను గుంటూరులోని మానసిక వైద్యశాలకు తీసికొని వెళ్ళారు. అప్పుడు డాక్టరుగారి దగ్గరకు వెళ్ళి జరిగిన సంగతంతా వివరించి చెప్పారు. డాక్టరుగారు కొన్ని మందులు ఇచ్చి పంపించారు. మందులు తీసికొని భార్యతో కలసి పెదనందిపాడు వచ్చి అక్కడ ఫోటో స్టూడియో పెట్టి ఒక సంవత్సరం అయిన తర్వాత నా భార్యని పుట్టింటికి పంపి హైదరాబాద్‌లో ఒక బైబిలు కాలేజిలో చేరి ఒక సంవత్సరం తర్ఫీదు పొంది పొనుగుపాడు వచ్చి భార్యను తీసికొని విజయవాడ వద్ద పెనుమాకలో కాపురం పెట్టి విజయవాడలో ఆర్టిస్టుగా పనిచేస్తూ దేవునిలో ఎదిగి, ఒకరోజు ఉపవాస ప్రార్ధనలో దేవుడు యెషయా 61వ అధ్యాయం మొదటి వచనం నా కళ్ళ ఎదురుగా పెద్ద అక్షరాలతో కనిపించాయి. ఇది దేవుని నడిపింపు అని తెలుసుకొని హైదరాబాద్‌లోని బిలివర్సు చర్చికి వెళ్ళి బైబిలు కాలేజిలో చేరాను.

అక్కడ ప్రకాశం జిల్లా వాస్తవ్యులతో పరిచయమై సేవార్ధమై ప్రకాశంజిల్లా చవటపాలెం వచ్చి సేవ ప్రారంభించాను. అప్పుడు 8 సంవత్సరాల కుమారునితో నా భార్య నా వద్దకు వచ్చింది. ప్రభువు చిలంకూరులో సేవ చూపించాడు.

రెండు సంవత్సరాలు చిలంకూరులో సేవ చేసిన తర్వాత మంచి సంఘము ఏర్పడినది. సంఘ సభ్యులే చర్చిని, నాకు నివాసమును కట్టారు. ప్రతి దినము దేవుడు తన ఆత్మతో నన్ను వాడుకొనుచు అనేక అద్భుతములు, సూచన క్రియలను జరిగించనారంభించాడు.

ప్రభువు నామమునకు స్తోత్రము. ఇప్పుడు నా కుమారుడు ఢిల్లీలో బి.టి.హెచ్. చదివి కేరళలో ఏషియన్ బైబిల్ కళాశాలలో బి.డి. చదివాడు. 1992లో రమేష్ అనే నా పేరును ఒక దైవదాసుని ద్వారా జోసఫ్ కిషోర్‌గా మార్చబడినది. స్త్రీల మధ్య నా భార్య సేవ చేయుచున్నది. ఆమె పేరు ఇప్పుడు ప్రకాశిని. మా కొరకు, మా సంఘము కొరకు ప్రార్ధించండి.

# నిజమైన స్వాతంత్ర్యము

స్వాతంత్ర్యము అంటే స్వేచ్ఛగా జీవించగలగటం. మనం చేయాలనుకున్న పనిని ఎలాంటి ఆటంకం లేకుండా చేయ గలగటం. బానిసత్వంలో ఉన్న వారికి ఎలాంటి స్వేచ్ఛా వుండదు. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో 400 సం॥లు బానిసలుగా జీవించారు. వెట్టిచాకిరి చేస్తూ దేవుడైన యెహోవాకు మొఱ్ఱపెట్టుకున్నారు బానిసత్వం నుండి విడిపించమని. అక్కడ వాళ్ళు కూలి పని చేస్తూ జీవనం గడిపారు. ఎట్టకేలకు దేవుడు మోషేని వారిని రక్షకుడిగా వారి మధ్యనే పుట్టించి, మోషే ద్వారా వారిని విడిపించి, వారికి స్వేచ్ఛ దయచేసి, వారికి పాలుతేనెలు ప్రవహించు కనాను దేశమును వారికి స్వాస్థ్యముగా దయచేశాడు. అలా ఇశ్రాయేలీయులకి స్వాతంత్ర్యము లభించింది. అయిన ప్పటికీ ఇశ్రాయేలీయులు ఇంకా ఐగుప్తు దేశపు అలవాట్లు అనబడే బానిసత్వం క్రిందనే ఉన్నారు. వారి శరీరాలకైతే బానిసత్వం నుండి విముక్తి లభించింది కానీ, వారి మనసులకి ఐగుప్తు దేశపు బానిసత్వం నుండి విముక్తి లభించలేదు. వారు అరణ్యములో ప్రయాణించినంత కాలము వారు ఐగుప్తు దేశాన్ని గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. దేవదూతల ఆహారమైన మన్నాను తినడానికి వారికి దయచేసినా, ఐగుప్తు దేశములోని మాంసపు కుండలను వాళ్ళు గుర్తు చేసుకుంటు న్నారు. బానిసత్వము నుండి విడిపించమని ఏ దేవుడికైతే మొఱ్ఱపెట్టుకున్నారో, బానిసత్వము నుండి విడిపించిన ఆ దేవునికి కృతజ్ఞత చూపకుండా ఆయన మీదనే సణుగు కున్నారు. వారి మనసు ఐగుప్తు దేశపు బానిసత్వము నుండి విడుదల కోరుకోలేదు కాబట్టి, ఐగుప్తు దేశము నుండి బయలుదేరిని వారంతా అరణ్యములోనే చనిపోయారు. దేవుడు వారికోసం సిద్ధము చేసిన పాలుతేనెలు ప్రవహించు దేశానికి వారు చేరుకోలేక పోవడానికి కారణం వారి మనసులు ఐగుప్తు దేశపు బానిసత్వము నుండి విడుదల పొందలేకపోవడమే. ఐగుప్తు దేశము నుండి బయలుదేరిన వారిలో ఇద్దరు మాత్రమే కనాను దేశములో ప్రవేశించారు. వారే యెహోషువ, కాలేబు.

నేటి ప్రపంచం ఒక అధునాతన ఐగుప్తు దేశము. ఈ ప్రపంచానికి అధినేత సాతాను. ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతిఒక్కరూ పాపమనే బానిసత్వంలో బంధీలుగా జీవిస్తు న్నారు. ఈ ప్రపంచ మానవాళి మొత్తాన్ని సాతాను తన గుప్పెట్లో పెట్టుకొని వారిని నానా రకాల వ్యసనాలకి బానిసలను చేస్తూ వారిని నిత్యనరకానికి గురిచేయాలని కంకణం కట్టుకొని వుంది. ఈ మానవాళిని పాపమనే బానిసత్వం నుండి రక్షించి పరమకనాను దేశమైన పరలోక రాజ్యానికి వారసులను చేయడానికి దేవుడు తన ప్రియ కుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకానికి పంపించి, వారి పాపపరిహారం కోసం సిలువలో బలిగా అర్పించి, ఆ సిలువలో కార్చిన రక్తము ద్వారా ప్రపంచ మానవాళి మొత్తాన్ని తన రక్తము ద్వారా కొన్నాడు. ఇప్పుడు ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు యొక్క సొత్తు. యేసు యొక్క సొంతం. అలాంటి యేసు బిడ్డలను ఆయనకు కాకుండా చేయడానికి సాతాను విజృంభించి, శరీరాశ, నేత్రాశ, జీవపు డంబమనే వివిధ తంత్రాలను కల్పించి లోకానికి బానిసలు అయ్యేలా చేస్తుంది.

అయినప్పటికీ యేసు తాను సిలువలో రక్తము కార్చి, కొన్న తన బిడ్డలను సాతాను బంధీకానాలో నుండి విడిపించ డానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు. దేవుడు మనుష్యులకు ఇచ్చిన స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేస్తూ వారి స్వాతం త్ర్యాన్ని సాతానుకు అప్పచెప్పి, సాతానుకు బానిసలు అవుతున్నారు. ఈ లోకమనేది ఒక నటన అని, ఈ లోకం లోని జీవితం తాత్కాలికమనే సత్యాలను మనుష్యులు గుర్తించకుండా సాతాను చాలా జాగ్రత్తలు తీసుకుంటూ, వాటి గురించి ఆలోచించనంత బిజీగా మనుష్యులను ఉంచటానికి ఎన్నో వినోద కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. నేటి ప్రపంచం వాటికి బానిసలై సత్యాన్ని గ్రహించలేక తమ జీవితాలని సర్వనాశనం చేసుకుంటున్నారు. ఎవరైతే సత్యాన్ని అనగా యేసుని తెలుసుకుంటారో వారికి నిజమైన స్వాతంత్ర్యము లభిస్తుంది. వారే పరలోకరాజ్య వారసులు.

6



# మదర్ తెరీసా

బ్రదర్ కె.సామ్రాట్

ఎలాంటి పరిస్థితులలోనైనా యేసుప్రభువుపై అధారపడితే కొదవ వుండదు అనేది నిరూపించబడింది. సాతానుకు సమయం చిక్కింది. ఎందరినో ప్రేరేపించి నరహంతకులుగా మార్చింది. ఏ విధమైన అల్లరి లేకున్నా హత్యలు మాత్రము నిశ్శబ్దంగా జరుగుతూనే వున్నాయి. కిరోసిన్‌తో తయారైన బాంబులు వేయడంతో గుడిసెలన్నీ కాలిపోయి ఎందరో మరణించారు. ఈ మారణకాండ ఐదురోజులు సాగింది. వేలకువేల ప్రజలు చనిపోయారు. కొందరైతే తమ వారిని కాపాడుకునే క్రమంలో చనిపోయారు. ఇలా జరిగిన నెల రోజులకు 1946 సెప్టెంబరు 10న మదర్ తెరిసా తన సంవత్సరాంత రిట్రీటు కొరకు డార్జిలింగ్ వెళ్లుటకు రైలు ప్రయాణానికి సిద్ధమైంది. ఇన్ని గొడవలు కలకత్తాలో జరుగు తుంటే మదర్ తెరీసా తాపీగా రిట్రీట్‌కని డార్జిలింగ్ బయలు దేరింది గదా అని కొందరు ఆమెను ప్రశ్నించారు. కాని ఆమె విధేయతను నేర్చుకున్న సెయింట్ ఇగ్నేషియస్ లయోలగారి ఆత్మీయ వ్యాయామాలు వాళ్ళకు తెలియవు గదా. శారీరకంగా మన శరీరానికి కావలసిన ఆహారం, వ్యాయామం ఎలాగో, అంతరంగంలోని ఆత్మను బలపరచటానికి సంవత్సరాంత రిట్రీటు ఎంతో అవసరం. ఆమె రైలులో ఎక్కి వెళ్తూ చుట్టూ వున్న పొలాల గుండా రైలు కూతపెట్టి పెద్దశబ్దంతో దూసుకు పోతూ వున్న సమయాన ఒక్కసారిగా మరో పెద్దశబ్దం ఆమెకు వినబడింది. "పేదవారి దగ్గరకు వెళ్లు, కాన్వెంటును విడిచి పెట్టు, నిరుపేద ప్రజలతో నివసించు". అది దేవుని స్వరమేనని మదర్ తెరీసా గుర్తించింది. ఏ మాత్రం అనుమాన పడలేదు. దేవుని పిలుపు కాన్వెంట్‌ని వదలి వెళ్లమని పేదలతో నివసించ మని. కాని తను చేసిన వాగ్దానము కాన్వెంట్‌లోనే వుండి సేవ చేస్తానని. ప్రభువు చెప్పిన విధంగా బయట పేదలతో వుండాలంటే ఎలా వీలవుతుంది. ఈ విషయాలన్నిటిని తన రిట్రీటు సమయంలో ధ్యానంలో వుంటూ ప్రార్థనచేసి ప్రభువు యొక్క జవాబు కోరింది. ఆమెకు అప్పుడు 36 సం॥లు. 17 సం॥లుగా రిట్రీటుకు వెళుతుంది. ప్రతి సంవత్సరం సెయింట్ ఇగ్నేషియస్ లయోలాగారు నియమించిన ఆధ్యాత్మిక అభ్యాసాలు. మొదటిగా ఆమె యొక్క పాపాల్ని ఒప్పుకొని, దేవుని క్షమాపణ వేడుకోవడం. క్రీస్తు ప్రభువు ఈ లోకంలో గొప్ప శక్తిమంతుడై పునరుత్థానశక్తితో వున్నాడనే సత్యంపై ధ్యానించుట. ఆమెకు ఆజ్ఞాపింపబడినట్లుగా ఆమె కాన్వెంట్‌ను వదలి పేదవారితో జీవించుట ద్వారా వాళ్ళలో ప్రతి ఒక్కరికి చేయు సేవ క్రీస్తు ప్రభువుకు చేస్తున్నట్లు ఆనందించుటే తన భాగ్యము. ఇది తనకు ప్రభువు పిలిచిన పిలుపులో పిలుపు. కాని నాలుగు గోడల మధ్య వున్న తను ఎలా చేయగలదు. ప్రభువుకు ప్రార్థన చేసింది. ప్రభువా, నేను కాదు చేసేది, చేయగలిగేది నీవే. నా భారము యావత్తు నీపైనే. మదర్ తెరీసా అచంచలమైన విశ్వాసము ఎన్నడూ సన్నగిల్లలేదు. ఆమె నిజమైన విశ్వాస మహిళగా నిరూపించు కొనినది. అబ్రాహాము దేవుని వాగ్దానాన్ని నమ్మెను. ఆయన పిలుపుకు లోబడినాడు. అబ్రాహాము శోధింపబడి విశ్వాసమును బట్టి ఇస్సాకును బలిగా అర్పించెను. మృతులను సహితము లేపుటకు దేవుడు శక్తివంతుడని యెంచినవాడై, తన యేక కుమారుని అర్పించి ఉపమాన రూపంగా అతనిని మృతులలో నుండి మరల పొందెను. అటులనే కన్యయైన మరియ దేవుని మాటను విశ్వసించెను. ఆ మాట చొప్పున నాకు జరుగునుగాక అని తనకున్న శ్రేష్టమైన విశ్వాసాన్ని ప్రకటించుకొనినది. మదర్ తెరీసా యేసుప్రభువు పిలుపును విశ్వసించి పరిశుద్ధాత్మ నింపుదలతో ముందుకు సాగింది. దేవుడు దయచేయు వాడు అని ఆమె విశ్వాసము. ఎన్ని ఇబ్బందులు, అడ్డంకులు కలిగినను యేసుప్రభువు వైపు చూస్తూ ఆయననే సమాధాన కర్తయని విశ్వసించినది. ప్రభువు ప్రణాళికలో వున్న విషయాలకు మార్గము చూపేది దేవుడే. లోబడి ముందుకు

సాగే బాధ్యత మనది. కనుక ఏ విషయ ములోను చింత పడనవసరము లేదు అని విశ్వసించి ముందు కు సాగింది. నిజ విశ్వాసం నిర్జీవముగా వుండక బహు శక్తి వంతమైనదిగా వుంటుందని మదర్‌కు తెలుసు. ఆ విశ్వాసమే హృదయానికి నిశ్చయతను కలుగచేస్తూ ముందుకు సాగిస్తుంది. దేవుని దృష్టిలో మానవ చరిత్ర అంటే ఆయనలో నమ్మకం వుంచిన వారి చరిత్ర నమ్మకమూ. అది సాధించిన కార్యాలే శాశ్వతంగా నిలిచేవి కాబట్టి అది ప్రాముఖ్యమైనది. లోకంలో మిగతాదంతా గతించిపోతుంది. నమ్మకం వెలుగును లోపలికి రానిచ్చే కన్నువంటిది. మదర్ తెరీసా జీవితం పైవిధమైన నమ్మకముతో కూడినదని ప్రపంచానికంతా తెలుసు.

డార్జిలింగ్ నుండి కలకత్తాకు తిరిగి వచ్చిన తరువాత తన పిలుపును గురించి ఫాదర్ సెలెస్ట్‌వాన్ ఎగ్జెమ్‌గారికి తెలియపరిచింది. ఆ విషయమును విన్న ఫాదర్ ఎగ్జెమ్ ఆశ్చర్యపోయాడు. ఇంత చిన్న మహిళ కలకత్తా వీధులలో అంతటా రక్తసిక్తముగా వున్న పరిస్థితులలో పనిచేయుట ఎంత కష్టతరమని తలంచాడు. మదర్ తెరీసాతో మరికొంత కాలము ప్రార్ధనలో గడిపి ప్రభువును అడుగవలసిందిగా సలహా ఇచ్చాడు. మదర్ తెరీసా రిట్రీట్‌లో పరిశుద్ధాత్మ నడిపింపుతో తను తెలుసుకున్న విషయాలన్నీ తనకు కలిగిన ప్రేరణ, పిలుపు గురించి అంతా వ్రాసి ఆ పేపర్స్‌ను ఫాదర్‌కు అంద జేసింది. ఆమె ఒక చీర కట్టుకుని భారతీయ సంప్రదాయం ననుసరించి నిరుపేద ప్రజల మధ్య సేవ చేయుటకు నిశ్చ యించుకున్నట్లు వ్రాసింది. ఆ పేపర్స్ చదివి ఫాదర్ వాన్ ఎగ్జిమ్‌గారు ఆమెకిచ్చిన సలహా ఏమంటే నీవు రోమ్‌లో వున్న పోప్‌గారికి నీ యొక్క విశ్వాసాన్ని కొనసాగించుకోడానికి, మరియు నీవు చేసిన వాగ్దానాల నుండి విడుదలను కలుగ జేయుటకు అనుమతి కోరుకునే అర్జీ పెట్టుకోమన్నారు. అప్పుడు మదర్ తెరీసా ఇంకేమైన ఇతర మార్గాలున్నాయా అని అడిగింది. ఆర్చ్ బిషప్‌గారి సలహా తీసుకుని నీకు మార్గాన్ని చూపించమని అడగమన్నారు. ఫర్దీనంద్ పెరియర్, అర్చ్ బిషప్‌గారు లొరిటో సంస్థను దర్శించినపుడు మదర్ తెరీసా తన అభిమతాన్ని వినవలసిందిగా కోరుకుంది. ఆమె తనలో వున్న విషయాలన్నీ చెప్పుకుంది. ఆర్చ్ బిషప్‌గారు ఓపిగ్గా అన్నీ విన్నారు. ఇలాంటి అభ్యర్ధన ఇంతకు మునుపు తన వద్దకు వచ్చినందు వలన ఆర్చ్ బిషప్‌గారు అంతగా చలించలేదు. ఆయన ముఖంలో ఏ విధమైన మార్పు లేదు. ఏమి ఆలోచన చేస్తున్నదీ కన్పించలేదు. తనంతట తానుగా నిర్ణయము తీసుకోలేనని, రోమ్ నుండి అనుమతి లభించ వలసి వుందని మాత్రము చెప్పారు. దేవునికి ఏదైనా సాధ్యమే నని మాత్రము చెప్పారు.

అదే సమయంలో మదర్ తెరీసాను అసన్‌సోల్ పట్టణా నికి మెడికల్ చెకప్ కొరకు పంపారు. ఆమెకు ఊపిరితిత్తుల వ్యాధి వుందేమోననే అనుమానంతో ట్యుబర్క్యులోసిస్ టెస్ట్ కొరకు పంపారు. కాని లేదని తేలింది. అచ్చట నుండి తిరిగి వచ్చినప్పుడు హిందూ, ముస్లీంల మధ్య గొడవలు జరుగు తున్నాయి. మదర్ తెరీసా ఆ ఇద్దరు మతాల నాయకుల్ని పిలిచి సఖ్యత చేసి పంపారు. అందరు ఎంతో సంతోషించారు. ఆర్చ్ బిషప్‌గారు తన మనవిని పట్టించుకోలేదని మదర్ భావించారు. 40 సంవత్సరాలు సేవ చేసి కూడా ఆర్చ్ బిషప్‌గారికి నిరుపేదల పట్ల అవగాహనలేదని అనుకున్నది. అలాగని ఆయన్ని తీర్పు తీర్చలేదు. మదర్ తెరీసా అభ్యర్ధనకు ముందు వేరొకరు అదే అభ్యర్ధన చేసి ఒక సంవత్సర గడువులో తన నిర్ణయాన్ని కొనసాగించి స్థిరపడతారో లేదో అని చూచినపుడు ఆమె తన మనసు మార్చుకొనుట జరిగినది. అదే విధంగా మదర్ తెరీసా కూడా చేస్తుందా అని ఆర్చ్ బిషప్‌గారు ఆలోచించారు. ఆర్చ్ బిషప్‌గారు మదర్ తెరీసాను పిలిచి నీవు అనుకున్న నిరుపేద సేవను డాటర్ ఆఫ్ ఆన్నె సంస్థతో కొనసాగించవచ్చుగదా అని సలహా ఇచ్చారు. ఆ సలహా మేరకు వారితో తను కోరిన సేవా కార్యక్రమాల్ని చేయాలని ప్రయత్నించినపుడు తాను కోరిన విధంగా జరుగక పోవడము చూసి, ఆర్చ్ బిషప్‌గారితో సిస్టర్స్ ఆఫ్ ఆన్నే వారు తమ పద్దతితో సేవ చేస్తున్నారుగాని, తాను అనుకున్న సేవ వారితో సఫలమవుట కష్టమని చెప్పింది. ఆర్చ్ బిషప్‌గారు నీవు అనుకున్నవన్ని ఒక్కరోజులో జరుగవు. నీవు కొత్త మిషనరీ మొదలు పెట్టాలంటే రోమ్ నుండి పర్మిషన్ అవసరము. మరియు మదర్ జనరల్ నుండి నీవు కాన్వెంట్ నుండి బయటకు వెళ్ళుటకు పర్మిషన్ ఇవ్వాలి అని చెప్పారు. ఆ విధంగా ఆర్చ్ బిషప్‌గారు మదర్ తెరీసాకు తన నిస్సహాయ తను తెలియజేశారు.

**(సశేషం)**

చిన్నపిల్లల పేజి

# బైబిలు కథలు - సమూయేలు

న్యాయాధిపతులు ఇశ్రాయేలియుల్ని ఏలుతున్న కాలములో దేవుని మందిరము షిలోహు అనే పట్టణములో ఉండేది. ఆ మందిరానికి యాజకుడుగా, ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతిగా ఏలీ ఉండేవాడు. ఏలీ 40సం॥లు ఇశ్రాయేలు ప్రజలకు న్యాయాధిపతిగా ఉన్నాడు. ఏలీ ముసలివాడయ్యాక అతని కొడుకులైన హొఫ్నీ, ఫీనెహాసులు దేవుని మందిరానికి యాజకులుగా ఉంటుండేవారు. అయితే హొఫ్నీ, ఫీనెహాసులు దేవుని దృష్టికి దుర్మార్గమైన ప్రవర్తన కలిగి, దేవున్ని, దేవుని యాజక ధర్మన్ని నిర్లక్ష్యపెట్టి మందిరములో అర్పించే బలులలో శ్రేష్టమైన వాటికోసం ప్రజల్ని విసిగిస్తూ ఉండేవారు. మందిరములో దేవుని సేవ చేయడానికి వచ్చే స్త్రీలతో కూడ వారి ప్రవర్తన సరిగా ఉండేది కాదు. ఏలీ తన ఇద్దరు కొడుకులను పిలిచి దేవునికి భయపడమని హెచ్చరించినా వారు వారి ప్రవర్తన మార్చుకోలేదు. షిలోహుకు పశ్చిమంగా రామా అనే పట్టణం ఉంది. రామాలో ఎల్కానా అనే అతను తన ఇద్దరు భార్యలైన హన్నా, పెనిన్నాలతో కలిసి నివసించేవాడు. అయితే పెనిన్నాకి పిల్లలు ఉన్నారు కానీ హన్నా గొడ్రాలు. ఈ కారణాన్ని బట్టి పెనిన్నా హన్నాని సూటిపోటి మాటలతో బాధపెడుతూ, విసిగిస్తూ ఉండేది. ఎల్కానా ప్రతి సంవత్సరం షిలోహులో ఉన్న దేవుని మందిరానికి తన కుటుంబంతో వెళ్ళి దేవునికి బలి అర్పించేవాడు. అలాగే ఒకసారి దేవునికి బలి అర్పించడానికి వెళ్ళినప్పుడు పెనిన్నా అనిన మాటలకు బాధపడుతూ హన్నా దేవుని మందిరములోకి వెళ్ళి తనకి పిల్లలు దయ చేయమని ప్రార్ధన చేసుకొంది. అంతేకాక తనకు మగబిడ్డను ఇస్తే ఆ బిడ్డని దేవుని సేవకు సమర్పిస్తానని దేవునితో మ్రొక్కుబడి చేసుకుంది. ఇదంతా గమనిస్తున్న ఏలీ ఆమె సమస్య తెలుసుకొని దేవుడు నీ ప్రార్ధనకు జవాబు ఇస్తాడు అని చెప్పిన తరువాత వారు వాళ్ళ ఊరికి వెళ్ళారు. దేవుడు హన్నా ప్రార్ధన ఆలకించి ఆమెకి ఒక కొడుకుని పుట్టించగా ఆమె తన కొడుక్కి సమూయేలు అని పేరు పెడుతుంది. దేవునితో తాను చేసుకున్న మ్రొక్కుబడినిబట్టి సమూయేలుకి పాలు మాన్పించిన తరువాత షిలోహు మందిరానికి వెళ్ళి బాలుడైన సమూయేలును ఏలీ దగ్గర వదిలిపెట్టుంది. తరువాత హన్నాకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు పుడతారు. హన్నా ప్రతి సంవత్సరము దేవుని మందిరానికి వచ్చేటప్పుడు సమూయేలు కొరకు ఒక అంగీని కుట్టి తెచ్చి ఇస్తూ ఉండేది. బాలుడైన సమూయేలు దేవుని మందిరములో పరిచర్య చేస్తూ దేవుని దయలో ఎదుగుతుంటాడు. ఒక రోజు రాత్రివేళ దేవుడు సమూయేలును పిలుస్తాడు. సమూయేలు దేవుని స్వరం వింటాడు. కానీ తనని పిలుస్తుంది ఏలీ అనుకుని ఏలీ దగ్గరకు వెళ్ళి నన్ను పిలిచారు కదా వచ్చాను అంటాడు. అప్పుడు ఏలీ నేను పిలవలేదే, వెళ్ళి పడుకోమని చెప్తాడు. మరల దేవుడు సమూయేలును పిలుస్తాడు. తనని పిలుస్తుంది దేవుడు అని తెలియక పోవడంతో సమూయేలు ఏలీ దగ్గరకు వెళ్ళి పిలిచారు కదా వచ్చాను అంటాడు. అందుకు ఏలీ నేను పిలవలేదే వెళ్ళి పడుకో చెప్తాడు. ఇలా మూడుసార్లు జరిగింది. అప్పుడు ఏలీకి అర్ధమైంది సమూయేలును పిలుస్తుంది దేవుడని.



సమూయేలు ఈ సారి ఎవరైనా పిలిస్తే చిత్తం ప్రభువా నీ దాసుడు ఆలకించుచున్నాడు ఆజ్ఞ ఇమ్ము అని చెప్పు అంటాడు ఏలీ. సరే అని చెప్పి సమూయేలు వెళ్ళి పడు కుంటాడు. దేవుడు మరలా సమూయేలు సమూయేలూ అని పిలవగా సమూయేలు చిత్తం ప్రభువా నీ దాసుడు ఆలకించుచున్నాడు ఆజ్ఞ ఇమ్ము అంటాడు. అప్పుడు దేవుడు ఏలీ కొడుకులిద్దరు ఒక్కరోజే చనిపోతారని, ఆ కుటుంబంలో ముసలివాడు ఉండడని సమూయేలుకు చెప్తాడు. తెల్లవారాక సమూయేలు మందిరం తలుపులు తెరుస్తాడు కానీ దేవుడు తనతో చెప్పిన విషయాలేవి ఏలీతో చెప్పడు. అయితే ఏలీ సమూయేలును పిలిచి దేవుడు రాత్రి ఏం చెప్పాడో ఒక్కటికూడ వదిలి పెట్టక చెప్పు అంటాడు. అప్పుడు సమూయేలు దేవుడు తనతో చెప్పినదంతా ఏలీతో చెప్తాడు. ఆ కాలంలోనే ఇశ్రాయేలీయులకు ఫిలిష్తీయులకు యుద్ధం కలగగా ఇశ్రాయేలీయులు ఓడిపోతుండగా ఇశ్రాయేలీయులు మందసాన్ని తీసుకొని వచ్చారు. హొఫ్నీ, ఫీనెహాసులు కూడ దేవుని మందసంతో పాటు యుద్ధ స్థలానికి వెళ్ళారు. యుద్ధంలో ఇశ్రాయేలీయులు ఓడిపోతారు, హొఫ్నీ, ఫీనెహాసులు చనిపోతారు. ఫిలిష్తీయులు దేవుని మందసాన్ని తీసుకెళ్తారు. ఈ విషయం ఏలీకి తెలిసినప్పుడు అతడు కూర్చున్న పీఠము మీద నుండి వెనకకు పడి మెడ విరిగి చనిపోతాడు. చనిపోయినప్పుడు ఏలీ వయస్సు 98 సంIIలు. ఈ విషయం తెలుసుకున్న ఫీనెహాసు భార్య ప్రసవ వేదన పడుతూ మగబిడ్డకు జన్మనిచ్చి అతనికి ఈకాబోదు అని పేరు పెట్టి ఆమె కూడ చనిపోతుంది. ఈకాబోదు అను మాటకు ప్రభావం పోయెను అని అర్థం. ఈ విధంగా దేవుడు సమూయేలు ద్వారా తెలియపరిచిన విషయాలు అన్నీ జరగాయి. ఏలీ తరువాత సమూయేలు షిలోహు మందిరంలో యాజకునిగా ఉండి దేవునికి ప్రవక్తగా, ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతిగా ఉంటాడు. అంతేకాక సమూయేలు న్యాయాధిపతిగా ఉన్న కాలంలో ఇశ్రాయేలీ యులు ఫిలిష్తీయుల మీద విజయాన్ని సాధిస్తారు. ఇశ్రాయేలీ యుల మొదటి రాజైన సౌలును, అభిషేకించింది సమూయేలే.

కాబట్టి పిల్లలూ మనం కూడా సమూయేలువలె దేవుని స్వరం వినాలి. సమూయేలు అయితే బాలునిగా ఉన్నప్పుడు అంటే చిన్న పిల్లవానిగా ఉన్నప్పుడే దేవుని స్వరం విన గలిగాడు. దేవుని ప్రవక్తగా బ్రతికాడు. మనం కూడా దేవుని స్వరం వినాలి దేవుని కొరకు బ్రతకాలి. దేవుని స్వరం వినాలి అంటే మనం ఎక్కువ సమయం దేవునికి ఇవ్వాలి. మీరు కూడా బైబిల్ చదవటానికి, ప్రార్థించటానికి ఎక్కువ సమయం ఇవ్వండి. దేవుడు మిమ్ములను ఆశీర్వదించి, మిమ్మల్ని ఒక ఉన్నతస్థానంలో ఉంచుతాడు.




హన్నాకృప
క్రిస్టియన్ బుక్ సెంటర్

రైల్వేస్టేషన్ రోడ్, క్లాపేట, 6వ లైను, ఒంగోలు-523001, ఫోన్: 9440217726

మా వద్ద అన్నిరకముల బైబిల్స్, సండేస్కూల్ మెటీరియల్, సండేస్కూల్ బైబిల్ గేమ్స్ మొదలగునవి లభించును. మీకు కావలసిన బైబిల్స్, సండేస్కూల్ మెటీరియల్ ఈ క్రింది వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చును

www.onlinetelugubible.net

# దేవుడు అసహ్యించుకుంటాడు

**"మీరు మనుష్యుల యెదుట నీతిమంతులని అనిపించు కొనువారు గాని దేవుడు మీ హృదయములను ఎరుగును. మనుష్యులలో ఘనముగా ఎంచబడునది దేవుని దృష్టికి అసహ్యము" (లూకా 16:15).** ఈ లోకంలో మనిషి పుట్టింది మొదలు చనిపోయే వరకు తోటి మనుష్యులనుబట్టి తన జీవితాన్ని నిర్ణయించుకుంటాడు. ఇతరుల ముందు తాను ఏ విషయంలోనూ తక్కువగా ఉండకూడదని అను కుంటాడు. ఎదుటి వారికంటే గొప్పగా లేకపోయినా పర్వాలేదు కాని, తక్కువగా ఉండటం మాత్రం అస్సలు సహించలేరు. వాళ్ళ అవసరాలకి మించి ఎక్కువ డబ్బు సంపాదించేది తోటి వాళ్ళ గురించే. వాళ్ళ చుట్టూ వుండే వాళ్ళ ముందు ఘనంగా ఉండటానికి అప్పులు చేసి మరీ ఘనత సంపాదించు కుంటారు. తన కంటే ఎదుటి వారికి ఎక్కువ విలువ ఇవ్వబట్టే ఇదంతా. తన కష్టాల్లో, బాధల్లో సహాయపడని వాళ్ళకి ఎక్కువ విలువ ఇవ్వడం తన విలువని తాను తగ్గించుకున్నట్లే. దేవుడు తనకి ఇచ్చే విలువని ఫణంగా పెట్టి దేవుడి కంటే తోటి వారికి ఎక్కువ విలువ ఇచ్చి దేవుని ప్రేమ నుండి దూరమవుతారు. మనుష్యుల వలన మెప్పు పొందాలని తమలో లేని నీతిని కూడా ఇతరుల ముందు కనపరుస్తారు. ఎంత దుర్మార్గుడు సైతం తాను ఒక సంఘ సంస్కర్తనని ఇతరులు అనుకోవాలని కోరుకుంటాడు. అవినీతికి పాల్పడే వారు కూడా దొరికే వరకు తాము పెద్ద నీతిమంతుల్లాగా ఫోజు కొడతారు. ఒకవేళ తాము ఏదైనా తప్పు చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికినా కూడా ఏదో బుకా యించి తప్పించుకోవాలని చూస్తారు. ఇదంతా మనుష్యుల ముందు తాను తక్కువ కాకూడదు అన్న ఉద్దేశ్యంతోనే. చివరికి క్రైస్తవులు సైతం ఈ లోకంలో ఘనతనే కోరుకుంటు న్నారు. చర్చీలలో గొప్ప గొప్ప స్థానాల్లో ఉండాలని, తద్వారా సంఘంలో ఒక గుర్తింపు రావాలని తెగ ఉబలాటపడిపోతుం టారు. "మనుష్యులకు కనబడు నిమిత్తము తమ పనుల న్నియు చేయుదురు. విందులలో అగ్రస్థానములను సమాజ మందిరములలో అగ్రపీఠములను, సంతవీధులలో వంద నములను, మనుష్యులచేత బోధకులని పిలువబడుటయు కోరుకుందురు" (మత్తయి 23:5-7). క్రైస్తవులు సంగతి ఇలా వుంటే, వారిని నడిపించే బోధకులైన పాస్టరు మరీ దారుణం. చాలామంది పాస్టర్లు బోధించే పనిని సేవలా కాకుండా వృత్తిగా భావిస్తుంటారు. భావించటమే కాదు, జీతాలు తీసుకుని బోధించే పని వృత్తే అని నిరూపిస్తుంటారు. ఇలాంటి వారిని దేవుడు ఎలా అసహ్యించుకుంటాడో యేసు ప్రభువు చెప్పిన సందర్భం మనం బైబిల్లో మత్తయి 7:22లో చూడగలం "ఆ దినమున అనేకులు నన్ను చూచి-ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామ మున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేక మైన అద్భుతములు చేయలేదా?" అని అన్న వారితో దేవుడు "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను, అక్రమము చేయు వారలారా, నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదును" (23వ). సామాన్యులను దేవుని వాక్యం ద్వారా నడిపించాల్సిన సంఘకాపరులు, సువార్తికుల పరిస్థితే ఇలా వుంటే ఇంక సంఘస్తులను రక్షించేదెవరు? వ్యక్తిగతంగా బైబిలు చదవ కుండా దేవుని వాక్యము కొరకు ఇతరుల మీద ఆధారపడే వారు కూడా వారి లాగానే అక్రమము చేయువారి జాబితాలో చేరిపోతారు. ఈ లోకంలో పెద్ద పెద్ద చదువులు చదివినా, గొప్ప గొప్ప ఉద్యోగాలు చేసినా, ఆస్తులు కూడబెట్టినా, పెద్ద పెద్ద భవనాలు కట్టించుకున్నా అవి కేవలం మనుష్యుల ముందు ఘనతకే. మనుష్యులలో ఘనముగా ఎంచబడునది దేవుని దృష్టికి అసహ్యము. మరి మనల్ని దేవుడు అసహ్యించు కోకుండా వుండాలంటే మనుష్యులలో ఘనంగా ఉండాలను కోకుండా దేవునికి ఇష్టమైన జీవితం జీవిస్తే దేవుడు నిన్ను ఘనపరుస్తాడు. "తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింప బడును; తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును. (మత్తయి 23:12)

## గమనిక

GNM మరియు B.Sc. Nursingలలో ఖాళీలు కలవు. మీ పిల్లలను చేర్చాలనుకొనే వారు వెంటనే ఈ క్రింది నంబర్లకు ఫోన్ చేసి మీ సీటు రిజర్వ్ చేసుకోండి

**9676340371, 9704255416**

## -: పాఠకులకు గమనిక :-

ఫేస్‌బుక్, ఆన్‌లైన్ తెలుగుబైబిల్ వెబ్ సైట్, బైబిల్ క్విజ్ ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచితంగా పత్రిక పొందుతున్న పాఠకులకు సంవత్సరం ముగిసిన వెంటనే వారికి పత్రిక నిలిపివేయడం జరుగుతుంది. కాబట్టి ముందుగానే సంవత్సర చందా రూ.200/- కట్టి రెన్యువల్ చేసుకోవడం ద్వారా 2 సంవత్సరాలు పత్రిక పంపబడుతుంది. పాఠకులు సహృదయంతో అర్థం చేసుకొని వెంటనే సంవత్సర చందా పంపగలరు. -ఎడిటర్

## చందాదారులకు జన్మదిన ప్రకటనలు ఉచితం

మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని Whatsapp ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, తెలుగు క్రైస్తవ సినిమాలు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు, క్రైస్తవ వివాహ వేదిక, మీ ప్రార్థన అవసరతల కొరకు ప్రార్థనా గది... ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి...

**www.onlinetelugubible.net**

# చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 2,000 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి సి.హెచ్.సుభాషిణి, గుడివాడ, కృష్ణాజిల్లా | రూ. 1000 |
| శ్రీ కె. ఐజక్ ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. 1000 |
| పేరు తెలీదు (21-2-18 తేది) బ్యాంక్ అకౌంట్ | రూ. 1000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూధియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. 500 |
| శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ | రూ. 500 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 500 |
| శ్రీ ఏ. పరిశుద్ధ రాజు, నరసాపురం | రూ. 500 |
| పాస్టర్.టి.రమేష్ అబ్రాహాము, పెన్నాడ, ప.గోజిల్లా | రూ. 500 |
| శ్రీ పి. ఇమ్మానియేలు, విజయవాడ | రూ. 500 |
| శ్రీమతి గ్రేస్ మంజుల, బెంగళూర్ | రూ. 500 |
| పేరు తెలీదు (తేది12-10-17) బ్యాంక్ అకౌంట్ | రూ. 400 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం | రూ. 300 |
| శ్రీమతి యం. పుల్లమ్మ, కడప | రూ. 300 |
| శ్రీ బాలాజీరావు సింథియా, వైజాగ్ | రూ. 300 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కిపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నజిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యలగూడెం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. 200 |
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలెం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 200 |
| శ్రీ యం. ఐజక్, దాసన్నపేట, విజయనగరం | రూ. 200 |
| శ్రీమతి కె. హేమాబాబ్జి, భీమవరం | రూ. 200 |
| శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి,తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ సి.హెచ్.రామక్రిష్ణ, ఏలూరు, ప.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ కె.రవికుమార్, హైదరాబాదు | రూ. 200 |
| శ్రీ కె.వి.వి.రమణ, గండేపల్లి, తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ యం. అబ్రాహాము, తాడేపల్లి, గుంటూరు | రూ. 200 |
| పేరు తెలీదు (తేది.7-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. 200 |
| పేరు తెలీదు (తేది.15-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. 200 |
| శ్రీ టి. మరియబాబు, గొట్టిపాడు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 200 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| యు. మేరి సలోమి, సిరివెళ్ళ, కర్నూలు జిల్లా | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జడ్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |

| | | |
|---|---|---|
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. | 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. | 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. | 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. | 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. | 150 |
| శ్రీ టి. మధుసూధన్, గుంటూరు | రూ. | 150 |
| పాస్టర్ బి. జెకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. | 100 |
| **జూలై నెలలో చందాకట్టిన వారు** | | |
| శ్రీమతి గ్రేస్ మంజుల, బెంగుళూరు | రూ. | 500 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**


**బైబిల్ క్విజ్-42 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **శ్రీ కె. బెంజిమెన్,** విజయవాడ, కృష్ణా జిల్లా
2) **శ్రీ పి. చిన్నారావు,** విజయవాడ, కృష్ణా జిల్లా
3) **శ్రీ కె. లోకేష్,** భద్రాద్రి,కొత్తగూడెం
4) **పండిట్. జాకబ్ పాల్,** కర్నూలు జిల్లా
5) **శ్రీమతి .కమల రాణి,** నిర్మల్
6) **శ్రీమతి సూజన్ వెస్లీ,** ఆకివీడు, ప.గో జిల్లా
7) **శ్రీ కె. యెషయా,** వెలిగండ్ల, ప్రకాశం జిల్లా
8) **శ్రీ వెంకటయ్య,** షిమోగ, కర్ణాటక
9) **శ్రీ యం. శ్రీకర్ కుమార్,** జుజ్జూరు. కృష్ణా జిల్లా
10) **శ్రీ.కె. కమల్,** మంచిర్యాల. ఆదిలాబాద్ జిల్లా
11) **శ్రీమతి కె. వాణికుమారి,** చీరాల, ప్రకాశం జిల్లా
12) **శ్రీ టి. మరియబాబు,** బల్లికురవ. ప్రకాశం జిల్లా
13) **సి. షెఫెల,** దొనకొండ, ప్రకాశం జిల్లా
14) **శ్రీమతి వై.కెజియాసత్యసారధి,** హైదరాబాద్
15) **కె. సుభద్ర,** విజయవాడ, కృష్ణా జిల్లా
16) **కె. ప్రేమారూత్,** గుంటూరు
17) **శ్రీమతి జి.రోజమ్మ,** ప్రసాద్‌నగర్, వేటపాలెం, ప్రకాశంజిల్లా

లక్కిడిప్ ద్వారా **"నా స్నేహితుడు"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**కె. బెంజిమెన్,** విజయవాడ, కృష్ణాజిల్లా

## ఈ నెల ప్రశ్న - జూలై-2018

**మరణము తప్పించుట ఎవరి వశము?** (కీర్తనలు)
(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేది లోపు **ఈనెల ప్రశ్న (జూలై) జవాబు:** అని టైపు చేసి మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో **SMS** ద్వారా 9440217726 నంబరుకి పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/- లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**జులై నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**
జవాబు : పాపము చేసిన వారిని (యోబు 24:19)

1) శ్రీ టి. మరియబాబు, బల్లికురవ, ప్రకాశం జిల్లా
2) శ్రీ కె. కమల్, మంచిర్యాల. ఆదిలాబాద్ జిల్లా
3) శ్రీ కె. యెషయా, వెలిగండ్ల, ప్రకాశం జిల్లా
4) యం. శ్రీకర్‌కుమార్, జుజ్జూరు, కృష్ణాజిల్లా
5) సి. షెఫెలా, దొనకొండ, ప్రకాశం జిల్లా
6) శ్రీమతి వై.కెజియాసత్యసారధి, హైదరాబాద్
7) కె. ప్రేమారూత్, గుంటూరు

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :

**ఇంటర్నెట్‌లో 'పరిశుద్ధత' మాసపత్రిక కొరకు ఈ క్రింది వెబ్‌సైట్ సందర్శించండి**
Read Our Internet Edition @
**www.holinessmagazine.com**



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 43

(యిర్మీయా 5 నుండి 24 వరకు)



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. మీకు మేలు కలగకుండుటకు మీ ---- కారణము పూరించుము (యిర్మియా 5అ)
2. ప్రవక్తలేమి యాజకులేమి అందరు ---- పూరించుము. (6అ)
3. "యెహోవా మాట వినని వారు శిక్షకు లోబడనొల్లని వారు". రిఫెరన్స్ ఏమిటి? (7అ)
4. "క్షేమము కొరకు కనిపెట్టుచున్నాము గాని భీతియే కలుగుచున్నది" రిఫెరన్స్ ఏమిటి? (8అ)
5. ఐశ్వర్యవంతుడు దేనిని బట్టి అతిశయింపకూడదు? (9అ)
6. ఎవరి ఆచారములు వ్యర్థములు? (10అ)
7. వారు తమ --- బట్టి నాకు మొఱ్ఱపెట్టగా నేను వినను. పూరించుము (11అ)
8. జనులు గోధుమలు చల్లి ఏ పంట కోయుదురు?(12అ)
9. ఏ దేశ పట్టణములు మూయబడియున్నవి? (13అ)
10. యెహోవా మా తిరుగుబాటులు---పూరించుము (14అ)
11. --- చేతిలో నుండి నిన్ను విడిపించెదను. పూరించుము (15అ)
12. నా బలమును నా ----- ఎంతటివో తెలియజేతును. పూరించుము (16అ)
13. ఎవరిని నమ్ముకొనువాడు ధన్యుడు? (17అ)
14. ప్రవక్త----చెప్పక మానడు పూరించుము (18అ)
15. ప్రవచనము చెప్పుటకు యిర్మీయా ఎక్కడ నుండి వచ్చెను? (19అ)
16. "అంతరింద్రియములను హృదయమును చూచు వాడవు నీవే" రిఫెరెన్స్ ఏమిటి? (20అ)
17. దోపుడు సొమ్ము దక్కినట్లుగా వారి --- వారికి దొరుకును పూరించుము (21అ)
18. యెహోయాకీము కుమారుని పేరేమిటి?(22అ)
19. "నా మాట అగ్ని వంటిది కాదా" రిఫెరెన్స్ ఏమిటి? (23అ)
20. "పడగొట్టక వారిని కట్టెదను" రిఫెరెన్స్ ఏమిటి? (24అ)

**గమనిక :**- మీ జవాబులను **SMS/Whatsapp**ద్వారా కూడా పంపవచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్ క్విజ్-43"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదీలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి**
**"నా దూత" (బాప్తిస్మమిచ్చు యోహాను కథ)**
**అను పుస్తకము (వెల రూ. 50/-) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

## బైబిల్ క్విజ్ - 42 జవాబులు

**1.**అంతరిక్షము (యెషయా 51:6) **2.**సీయోనును (52:8) **3.**53:12 **4.**54:10 **5.**దుష్టులు (55:7) **6.**కుక్కలు (56:11) **7.**దుష్టులకు(57:21) **8.** యెహోవా(58:11) **9.**సత్యము (59:14) **10.**ఎన్నికలేనివాడు (60:22) **11.**న్యాయము(61:8) **12.**సంతోషించును(62:5) **13.**విశ్రాంతి (63:14) **14.**సీయోను (64:10) **15.**సింహము (65:25) **16.**66:24 **17.**ఉత్తర (యిర్మీయా 1:14) **18.** శిక్షించును(2:19) **19.** అవిశ్వాసమును (3:22) **20.** మేలు (4:22)